01ATP22F_01ATP22F.qxd 22-01-2024 PM 11:54 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

మంగళవారం 23 జనవరి 2024 పేజీలు : 04

ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఓటర్ల తుది జాబితా ఇదే..

- అధికారికంగా ప్రకటన - మహిళా ఓటర్లు అధికం

అనంతపురం, జనవరి 22 ప్రభాతవార్త బ్యూరో

ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఆయా జిల్లా కలెక్టర్లు ఓటర్ల జాబితాలను సోమవారం ప్రకటించారు. నియోజకవర్గాల వారీగా మహిళా ఓటర్లు పురుష ఓటర్లు పేర్కొన్నారు. ఎన్నికలు సమీపిస్తుండటంతో ఓటర్ల జాబితాలు కూడా పూర్తి అయ్యాయి. అనంతపురం జిల్లాలో శాసనసభ నియోజకవర్గాల వారీగా ఓటర్ల జాబితా ఈ క్రింది విధంగా ఉంది. అనంతపురం శాసనసభ స్థానంలో 2,78,475 ఓటర్లు ఉండగా, పురుష ఓటర్లు 1,36,761 మంది, 1,41,679 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. థర్డ్ జెండర్లు 35 మంది ఉన్నారు. రాయదుర్గం నియోజకవర్గంలో 2,60,859 ఓటర్లు ఉండగా 1,29,090 మంది పురుష ఓటర్లు 1,31,736 మంది మహిళ ఓటర్లు ఉన్నారు, 33 మంది థర్డ్ జెండర్స్ ఉన్నారు. ఉరవకొండ నియోజకవర్గంలో 2,22,723 మంది ఓటర్లు ఉండగా పురుష 1,09,905 మంది, 1,12,788 మంది మహిళా ఓ టర్లుకాగా 30 మంది థర్డ్ జెండర్స్ ఉన్నారు. గుంతకల్లు స్థానంలో 2,67,036 మంది ఓటర్లు ఉండగా పురుషులు 1,31,304, మహిళా ఓటర్లు 1,35,656 మంది కాగా థర్డ్ జెండర్స్ 76 మంది ఉన్నారు. తాడిపత్రి నియోజకవర్గంలో 2,44,075 మందిఓటర్లు ఉండగా పురుషులు 1,21,499మంది, మహిళా ఓటర్లు 1,22,552 మంది కాగా థర్డ్ జెండర్స్ 24 మంది ఉన్నారు. శింగనమల స్థానంలో 2,45,625 మంది ఉండగా పురుషులు 1,22,341 మంది, మహిళా ఓటర్లు 1,23,257 మంది కాగా థర్డ్ జెండర్స్ 27 మంది ఉన్నారు. కళ్యాణదుర్గం స్థానంలో 2,27,437 మంది ఓటర్లు ఉండగా పురుషులు 1,13,195 మంది, మహిళా ఓ టర్లు 1,14,236 మంది కాగా థర్డ్ జెండర్స్ 7 మంది ఉన్నారు. రాప్తాడు స్థానంలో 2,48,313 మంది ఉండగా పురుషులు 1,24,081 మంది పురుష ఓటర్లు, 1,24,219 మంది మహిళ ఓ టర్లు ఉండగా 13మంది థర్డ్ జెండర్స్ ఉన్నారు.

ఇదే విధంగా శ్రీ సత్యసాయి జిల్లాలో సోమవారం జిల్లా కలెక్టర్ విడుదల చేసిన ఓటర్ల తుది జాబితా ఈ క్రింది విధంగా నియోజకవర్గం ఉంది. 1391628 మంది ఓ టర్లు ఉండగా అందులో మడకశిర ఎస్సీ నియోజకవర్గంలో 106242 మంది పురుషులు, 104831 మంది మహిళలు, 1 మంది థర్డ్ జెండర్ వెరసి 21,1074, హిందూపురం నియోజకవర్గంలో 12,3974 మంది

మిగతా 4 లో...

విధుల్లో చేరిన అంగన్‌వాడీలు

- ఆందోళన విరమించారు - అధికారుల వద్ద జాయినింగ్ రిపోర్టులు - ప్రభుత్వం ఒత్తిడితో తలొగ్గిన అంగన్‌వాడీలు

అనంతపురం, జనవరి 22 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లాలోని అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు తమ ఆందోళనను విరమించి సోమవారం విధుల్లో చేరారు. అనంతపురం జిల్లాలో 2,265 మంది అంగన్‌వాడీ వర్కర్లకు గాను 21వ తేది నాటికి 391 మంది విధుల్లోకి చేరారు. సోమవారం ఒక్కరోజే 18,062 మంది విధుల్లోకి చేరినట్లు ఐసిడిఎస్ పిడి బిఎన్.శ్రీదేవి ధృవీకరించారు. అంగన్‌వాడీ వర్కర్లు 2,253 మంది విదుల్లో చేరారని, 12 మంది మెడికల్ లీవ్‌లు, ఇతర కారణాలతో చేరలేదు. అదే విధంగా అంగన్‌వాడీ హెల్పర్లలో 2,027 మందికిగాను 21వ తేది నాటికి 360 మంది ఉద్యోగాల్లో చేరారు. 22వ తేది ఒక్కరోజే 1647 మంది విధుల్లో చేరారు. మొత్తం 2,007 మంది అంగన్‌వాడీ వర్కర్లు విధుల్లో చేరారని ఇంకా 20 మంది మెడికల్ లీవ్‌లు, ఇతర కారణాలతో విధుల్లోకి చేరలేదని ఐసిడిఎస్ పిడి బిఎన్.శ్రీదేవి ధృవీకరించారు. గత 42 రోజులుగా తమ డిమాండ్ల కోసం అంగన్‌వాడీ ఉద్యోగులు పెద్ద ఎత్తున వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలు చేశారు. మండలాల నుంచి జిల్లా స్థాయి వరకు ఉధృతంగా ఆందోళనలు కొనసాగించి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారు. ఈ మేరకు జీతాలతోపాటు కొన్ని సౌకర్యాలను కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అయినప్పటికీ తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీ ఉద్యోగులు శాంతి యుత పద్ధతుల్లో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. సిఐటియు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలను నిర్వహించారు. వివిధ ఉద్యోగ, కార్మిక సంఘాలతోపాటు రాజకీయ పార్టీలు కూడా ఈ కార్యక్రమాలకు మద్దతు ఇచ్చాయి. అంగన్‌వాడీ వర్కర్లు , హెల్పర్లు, తమ విధుల్లోకి చేరకపోవడంతో రాష్ట్రప్రభుత్వం ఎస్మాప్రకటించింది. అయినప్పటికీ తమ ఆందోళన కొనసాగించారు. ఈనేపథ్యంలో సోమవారంలోగా విధుల్లోకి చేరకపోతే వారిస్థానంలో కొత్తవారిని తీసుకోవాలని రాష్ట్రప్రభుత్వం జిల్లా స్థాయి అధికారులకు ఆదేశాలను జారీ చేయడంతో అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు జిల్లా వ్యాప్తంగా సోమవారం తమ ఆందోళనలను విరమించుకుని ఉద్యోగాల్లోకి చేరడం గమనార్హం. అంగన్‌వాడీ ఉద్యోగులు విధుల్లోకి చేరిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తగిన రీతిలో స్పందించి వారికి కావాల్సిన న్యాయమైన డిమాండ్లను అమలు చేసే దిశలో ఉందడుగు వేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

విధుల్లోకి చేరుతున్నట్లు అధికారులకు జాయినింగ్‌రిపోర్టు అందజేస్తున్న అంగన్‌వాడీలు

గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లు వేగవంతం చేయండి

- జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

వినతులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

శ్రీసత్యసాయిజిల్లా, జనవరి 22, ప్రభాతవార్త ప్రతినిధి

రానున్న 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు వేగవంతం చేయాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని స్పందన సమావేశ మందిరం నందు జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ప్రజలతో 130 వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల విజ్ఞప్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా విచారణ చేసి అర్జీదారుడు సంతృప్తి చెందేలా పరిష్కరించాని ఆదేశించారు. అనంరతం జిల్లా కలెక్టర్ డిఆర్ఓ కొండయ్యతో కలసి 75వ గణతంత్ర దినోత్సవ వేడులకపై అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 26న గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లు ఏమేరకు సాగుతున్నాయని ప్రశ్నించగా, పరేడ గ్రౌండ్‌లో ఏర్పాట్లపైప్రణాళికలు రూపొందించామని, ఆమేరకు పనులుమొదలు పెడుతున్నట్లు అధికారులు వివరించారు. డిఆర్‌డిఎ, మెప్మా, డ్వామా ఆధ్వర్యంలో శకటాల ఏర్పాటుకు చర్యలు తసుకుంటున్నామని అధికారులు తెలియజేయగా, స్టాళ్ళను ఆకర్షణీయంగా, వినూత్నంగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే ప్రజా ప్రతినిధులు స్వాతంత్ర సమర యోధుల కుటుంబ సభ్యులు, ఇతర అతిథులకు వేడుకలకు ప్రత్యేకంగా ఆహ్వాని ంచాలని, సిటింగ్ ఏర్పాట్లు పక్కాగా చేపట్టాలన్నారు. ఉదయం పరేడ్ మైదానంలో సాంస్కృతిక కార్యక్రమా లనిర్వహణ కన్నులపండువగా ఉండేలాచూడాలని డిఇఓను ఆదేశించారు. ముఖ్యంగా ఆయా శాఖల్లో విశిష్ట సేవలు అందించిన ఉద్యోగులకు, సిబ్బందికి ఉత్తమ అవార్డులు, ప్రశంసా పత్రాలు అందజే యానికి ప్రతిపాదిత జాబితా నిర్ణీత గడువులోగా అందించాలనా ఆదేశించారు. అనంతరం వివిద క్యాలెండర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఆర్‌డిఓ భాగ్యరేఖ, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, గ్రామ/వార్డు సచివాలయాల నోడల్ అధికారి శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కులగణన సర్వే పకడ్బందీగా నిర్వహించండి

ఈ నెల 19వ తేది నుండి ఫిబ్రవరి 15 నాటికి పూర్తి చేయవలసిన కులగణన సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు సంబంధిత అధికారులను విధించారు. ఈ కులగణనలో ఎంపిడిఓ, తహశీల్దార్‌లు కీలక పాత్ర పోషించాలన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో వివిధ కులాలు, ఉపకులాల గణన పూర్తి చేయడం ద్వారా సంక్షేమ పథకాలను అన్ని వర్గాలకు అమలు చేయాలనేదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కులగణన ద్వారా వెల్లడయ్యే గణంకాలు డేటా ఆధారంగా పాలనను మెరుగుపరచడమే కాక రాష్ట్ర పేదరిక నిర్మూలన, ఇతర పథకాల లక్ష్యంగా అధిచదంలో సహాయపడుతుందన్నారు. ఈ మేరకు కులాల వారీగా సర్వే నిర్వహణకు షెడ్యూల్‌ను ప్రకటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 9వ తేదిన ఉత్తర్వులు జారీ చేసిందన్నారు.

అందరివాడు, భారత రాజ్యాంగ సృష్టికర్త అంబేద్కర్

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ ప్రకాష్‌రెడ్డి

- చెన్నేకొత్తపల్లిలోం అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి..

- నా ఎస్సీ, నా ఎస్టీ, నా బిసి, నా మైనార్టీ అంటూ ఆయా వర్గాలను అక్కున చేర్చుకున్నాడు జగన్‌మోహన్‌రెడ్డి

- అంబేద్కర్ ఆశయాలతో ముందుకు వెళ్తున్న జగన్‌కు అండగా ఉండాలి

- రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

చెన్నేకొత్తపల్లి, జనవరి 22 ప్రభాతవార్త

మండలకేంద్రమైన చెన్నేకొత్తపల్లిలో అందరివాడు, ఉత్సవ సొసైటీ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ సృష్టికర్త అంబేద్కర్ 10 అడుగుల కాంస్య విగ్రహాన్ని సోమవారం హిందూపురం పార్లమెంట్ మిగతా 3 లో...

నేడు ఉరవకొండలో ముఖ్యమంత్రి పర్యటన..!

- హెలిక్యాప్టర్ ద్వారా ఉరవకొండకు చేరుకోనున్న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ - 4వ విడత ఆసరా సాయం 6,394 కోట్ల మహిళల ఖాతాల్లో జమ చేయనున్న సీయం - పట్టణ శివారు జాతీయ రహదారి పక్కన పట్టిష్టంగా సభావేదిక ఏర్పాటు - హెలికాప్టర్, సీయం కాన్వాయ్‌కు ట్రయల్ రన్ నిర్వహించిన అధికారులు



జాతీయ రహదారి పక్కన ఏర్పాటు చేసిన సభా వేదిక దృశ్యాలు, ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్, హెలిక్యాప్టర్, కాన్వాయ్ ట్రయిల్ రన్ నిర్వహించిన దృశ్యం

ఉరవకొండ, జనవరి 22 ప్రభాతవార్త

నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండలో నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి పర్యటించనున్నారు. రాష్ట్రంలోని అక్కచెల్లెమ్మలకు ఇచ్చిన మాట ప్రకారం వైఎస్సార్ ఆసరా పథకం 4వ విడత సాయం 6,394 కోట్ల రూపాయలను స్వయం సహాయక సంఘాల మహిళల బ్యాంకు ఖాతాల్లోకి బటన్ నొక్కి జమ చేయనున్నారు. సీయం పర్యటన సందర్భంగా ఉరవకొండ పట్టణాన్ని సర్వాంగా సుందరంగా ముస్తాబు చేశారు. హెలిప్యాడ్ ఏర్పాటు చేసిన పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం మోదలు పట్టణ శివారులోని సీయం సభా వేదిక అనంతపురం-బళ్లారి జాతీయ రహదారి భారత్ పెట్రోల్ బంక్ పక్కన సువిశాలమైన మైదానంలో సభా వేదికను ఆకర్షణీయంగా ఏర్పాటు చేశారు. చిన్నముష్టూరు సమీపంలోని కల్లంబండ ఆంజినేయస్వామి ఆలయ సమీపం నుండి ఉరవకొండ వరకు పెద్దఎత్తున ఐరన్ బారీ కేడ్లను ఏర్పాటు చేసి ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. దారి పొడవునా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ను స్వాగతం పలుకుతూ అధికార వైకాపా పార్టీ నాయకులైన నియోజకవర్గ ఇంచార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి, ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డిల అనుచరులు ఏర్పాటు పెద్దఎత్తున ఫ్లెక్లీలుకటవుట్‌లను ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ బి.గౌతమి, జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, ఎస్పీ కేకేఎన్.అన్బురాజన్‌లు దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. సీయం పర్యటనను విజయవంతం చేయడానికి గత నాలుగురోజులుగా జిల్లా యంత్రాగం పగులు, రాత్రి అన్న తేడా లేకుండా శ్రమిస్తోంది.

సీయం పర్యటన సాగనుందిలా...

మంగళవారం గన్నవరం నుండి ఉదయం 10 గంటలకు పుట్టపర్తి విమానాశ్రయం నుండి ప్రత్యేక హెలికాప్టర్‌లో బయలుదేరి 10.30 గంటలకు ఉరవకొండ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు సీయం జగన్మోహన్‌రెడ్డి చేరుకుంటారు.10.30 గంటల నుండి 10.40 గంటల వరకు అక్కడ ప్రజాప్రతినిధులతో మాట్లాడుతారు. 10.40 గంటలకు అక్కడి నుండి రోడ్డు మార్గాన బయలుదేరి అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారిలోగల సభా స్థలికి 10.50 గంటలకు చేరుకుంటారు. 10.55 గంటలకు వేదికపైకి చేరుకోనున్న సీయం అక్కడ వైఎస్సార్ విగ్రహానికి దండవేసి నివాళులర్పించి జ్యోతి ప్రజ్వలన చేస్తారు. జిల్లా కలెక్టర్ స్వాగత ప్రసంగం, ప్రముఖుల ప్రసంగాలు, విడియో ప్రదర్శన, స్వయం సహాయ సంఘాల మహిళలతో మాటామంతి అనంతరం ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రసంగిస్తారు. అనంతరం వైఎస్సార్ ఆసరా 4వ విడత ఆర్థిక సాయాన్ని మహిళల బ్యాంకు ఖాతాల్లో విడుదలకు మెగా చెక్కును ఆవిష్కరిస్తారు. మధ్యాన్నం 12.35 గంటలకు సభా వేదిక నుండి రోడ్డు మార్గన జూనియర్ కళాశాలలోని హెలిప్యాడ్ వద్దకు బయలదేరి 12.45 చేరుకుంటారు.12.45 గంటల నుండి 1.45 గంటల వరకు అక్కడ స్థానిక నాయకులతో వివిధ అంశాలపై చర్చిస్తారు. 1.50 గంటలకు హెలికాప్టర్‌లో బయలుదేరి 2.20 గంటలకు పుట్టపర్తి విమాశాశ్రయం చేరుకుంటారు. 2.30 గంటలకు పుట్టపర్తి విమానాశ్రయం నుండి ప్రత్యేక విమానంలో బయలుదేరి 3.15 గంటలకు గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటారు. 3.20 గంటలకు గన్నవరం విమానాశ్రయం నుండి రోడ్డు మార్గాన బయలుదేరి 3.40 గంటలకు తన నివాసానికి చేరుకోవడంతో సీయం పర్యటన ముగియనుంది.

సిఆర్ఐటిలో శ్రీరామునికి ప్రత్యేక పూజలు

- పాల్గొన్న బిజెపి నేత చిరంజీవిరెడ్డి

సిఆర్ఐటిలో పూజలు నిర్వహిస్తున్న చిరంజీవిరెడ్డి

అనంతపురం సిటీ, జనవరి 22 ప్రభాతవార్త

అయోధ్య రామమందిర ప్రారంభ కార్యక్రమాన్ని పురస్కరించుకుని నగర సమీపంలోని సిఆర్ఐటి కళాశాలలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధినేత బిజెపి అనంతపురం పార్లమెంట్ కన్వీనర్ కనంపల్లి చిరంజీవిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతారాముల చిత్రపటాలకు ప్రత్యేక పూజలు కనంపల్లి చిరంజీవిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దాదాపు 500 ఏళ్లుగా అయోధ్యలో రామమందిర నిర్మాణం కోసం ఎందరో మహనీయులు కృషి చేస్తున్నారన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో అయోధ్య రామమందిర నిర్మాణం చేపట్టి మహనీయుల కలలను సాకారం చేశారన్నారు. అయోధ్యలో రామమందిరం నిర్మాణం చేపట్టడమే కాకుండా బాలరాముని విగ్రహాన్ని ఏర్పాటు చేయడం చారిత్రాత్మకమన్నారు. విద్యార్థులకు గత చరిత్రను తెలియజేయాలని సంకల్పంతో సీఆర్ఐటి కళాశాలలో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థుల నోట మారు మ్రోగిన రామనామం...

- భార్గవరామునికి హారతి పట్టిన గ్రామస్థులు..- బాల మేధావిలో అంగరంగ వైభవంగా శ్రీరాముని ప్రతిష్టాపన మహోత్సవం...- బాల మేధావి విద్యార్థులచే భారీ శ్రీబాలరాముని ప్రతిష్టాపన మహోత్సవ ర్యాలీ..

డి.హీరేహాళ్, జనవరి 22 ప్రభాతవార్త:

రాముని వేషాధారణలో బాలమేదావి విద్యార్థులు

బాల మేధావి ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల విద్యార్థుల నోట జైశ్రీరామ్ జైజై శ్రీరామ్ అంటూ రామ నామం మారు మోగింది. సోమవారం అయోధ్యలో రామ మందిర నిర్మాణం పునరుద్ధరణ, శ్రీరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్టను పురస్కరించుకొని డి.హీరేహాళ్ మండలం కల్యం గ్రామంలో ఉన్న బాల మేధావి ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ వన్నూరుస్వామి ఆధ్వర్యంలో విద్యార్థులు వనవాస రాముడు, పట్టాబిరాముడు వేషాధారణలు ధరించి గ్రామంలో అంగరంగ వైభవంగా భారీ ర్యాలీ నిర్వహించారు. విద్యారథ్థుల వేషాదారణలు గ్రామ ప్రజలను ఆకట్టుకున్నాయి. వేషాధిరణలో విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించగా అందుకు ముద్దులైన గ్రామస్తులు నీళ్లతో, బిందెలతో స్వాగతం ఫలికి మంగళ హారతులు పట్టారు. చిన్న, పెద్ద అనే తేడా లేకుండా జై శ్రీరామ్ జై శ్రీరామ్ అంటూ గ్రామస్థులంతా విద్యార్థుల వెంట నడిచి వారికి శ్రీరాముని పైన ఉన్న భావాన్ని చాటారు. సీతారాములు మరియు ఆంజినేయస్వామి వేషాధారణలు చూసి గ్రామస్థులు ముగ్ధులయ్యారు. మండల కేంద్రంలోని డి.హీరేహాళ్ బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో రామభక్తులు నాగల్లి రాజు పలువురు భక్తులు, భజన బృందంతో కలిసి శ్రీరాముని చిత్రపటంతో ఊరేగింపు చేశారు. జైశ్రీరామ్ నామస్మరణ గ్రామంలో పురవీధుల్లో మారుమోగింది. అనంతరం పలు దేవాలయాల్లో భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల్లో భక్తులు రామనామస్మరనం పటిస్తూ వివిధ పలు రకాల పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కల్యం గ్రామ భజన బృందం, గ్రామ సర్పంచ్ పుష్పావతి నాగరాజు, ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

రాముడి చిత్రపటంను ఊరేగిస్తున్న భక్తులు..

టిడిపి నాయకుని కుమారుని జన్మదిన వేడుకల్లో ఉన్నం

కళ్యాణదుర్గం టౌన్, జనవరి 22 ప్రభాతవార్త

చిన్నారిని ఆశీర్వదిస్తున్న ఉన్నం

మండలంలోని సీర్ప గ్రామానికి చెందిన అమిలినేని బాబు మనువడు జన్మదిన వేడుకల్లో టిడిపి యువ నేత ఉన్నం మారుతి చౌదరి, ఉదయ్ భాస్కర్ చౌదరి, గరికపాటి సురేష్, నర్సాపురం మురలీ, విరుపాపల్లి రాధా, నర్సాపురం వెంకటేష్, వేలూరి అరవింద్, ఎర్రంపల్లి సత్తి, తదితరులు పాల్గొన్నారు.

మండల వ్యాప్తంగా పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు

శెట్టూరు, జనవరి 22 ప్రభాతవార్త

రాముల వారి చిత్రపటాన్ని ఊరేగిస్తున్న దృశ్యం

ఈ రోజు అయోధ్యలో శ్రీరాముని నూతన దేవాలయంలో శ్రీరాముని ప్రాణ ప్రతిష్టను పురస్కరించుకుని సోమవారం శెట్టూరు మండలం ప్రతి గ్రామంలో శ్రీరాముని చిత్రపటాన్ని ట్రాక్టర్‌లో గ్రామ పుర వీధుల్లో చిన్న పిల్లలు, మహిళలు, కలాశాలతో భక్తిశ్రద్ధలతో శోభయాత్ర నిర్వహించడం జరిగింది. గత కొన్ని సంవత్సరాలుగా శ్రీరాముని దేవాలయం అనేక సమస్యల్లో ఉండగా ఇప్పటితో సమస్యను పరిష్కరించుకొని అయోధ్యలో నూతన దేవాలయాన్ని నిర్మించుకోవడనాన్ని సంతోషిస్తూ సోమవారం గ్రామంలో ఒక పండుగలా జరుపుకున్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మల్లారెడ్డి, రామసేవకులు వన్నూరస్వామి, మర్రిస్వామిరెడ్డి, తిప్పేస్వామి, అనిల్, తెప్పమయ్య, వన్నూరప్ప, విరుపాక్షి, మారుతి, తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ స్థాయి పోటీలకు ఫిక్షర్స్

కళ్యాణదుర్గం టౌన్, జనవరి 22 ప్రభాతవార్త

మాట్లాడుతున్న అధికారులు

ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేయ తలపెట్టిన ఆడుదాం ఆంధ్ర క్రీడ పోటీలలో భాగంగా జనవరి నెల 24వ తేది నుంచి నియోజకవర్గపు స్థాయి క్రీడా పోటీలు నిర్వహించవలసి ఉండగా నియోజకవర్గంలోని ఐదు మండలాల జట్టుల మధ్య పోటీలు నిర్వహించడానికి ఫిక్షర్స్ వేయడము జరిగింది. ఈ కార్యక్రమానికి ఐదు మండలాల కో ఆర్డినేటర్స్, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కళ్యాణదుర్గం మండల ఇన్‌చార్జ్ ఎంపిడిఓ శ్రీబాలాజీ, నియోజకవర్గపు కో ఆర్డినేటర్ చల్లా కిరణ్‌చౌదరి, నేతృత్వంలో నిర్వహించారు. మండల కోఆర్డినేటర్స్ ఓబుళపతి, ఇబ్రహీం, షణ్ముగ, అప్పర్, రమేష్‌లు పాల్గొన్నారు. వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనాథ్, మురళీ, సురేష్, నాగరాజు, శ్రీనివాసులు, మోహన్, సంజీవరాయుడు పాల్గొన్నారు.

వృద్ధ దంపతులకు మూడు నెలల నిత్యావసర సరుకుల పంపిణీ

కళ్యాణదుర్గం టౌన్, జనవరి 22 ప్రభాతవార్త

నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న దృశ్యం

మండలంలోని లక్ష్మిపురం తండాకు చెందిన లక్ష్మనాయక్ సరోజ బాయి వృద్ధ దంపతులకు సహాయం అందించిన ఫర్ ద పీపుల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డి.కాంచనగంగ డిఎన్.మూర్తి వృద్ధాప్యం శాపంగా మారిన ఆ దంపతులు సరోజా భాయి (72) రెండు సంవత్సరాలుగా పక్షవాతంతో బాధపడుతున్న తనకు 8 పదుల వయస్సులో కూలి పనులు చేస్తూ అప్పులు చేస్తూ ఆమె చికిత్స చేయిస్తూ అన్ని తానై చూసుకుంటున్న లక్ష్మనాయక్ సరోజ బాయి దీనపరిస్థితి, వారికి అండగా మేము ఉన్నామంటూ డి.కాంచన గంగా డిఎన్ మూర్తి దంపతులు వారికి అవసరమైన మందుల ఖర్చులు, వారికి దుస్తులు రెండు బియ్యం బస్తాలు 3 నెలలకు సరిపడు నిత్యావసర సరుకులు, ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాలే నాయక్ దంపతులు శీనానాయక్ వెంకటేష్‌నాయక్ గ్రామస్తులు పాల్గొన్నారు.

పట్టణంలో అంగరంగ వైభవంగా అయోధ్య రామాలయ ప్రారంభోత్సవ వేడుకలు...

వేడుకల్లో పాల్గొన్న ఏపిఐఐసి ఛైర్మెన్ మెట్టు గోవిందరెడ్డి....

రాయదుర్గం, జనవరి 22 ప్రభాతవార్త:

స్వామివారి ఊరేగింపులో పాల్గొన్న ఏపిఐఐసి ఛైర్మెన్ మెట్టు గోవిందరెడ్డి....

అయోధ్య రామాలయ ప్రారంభోత్సవం సందర్భంగా సోమవారం సాయంకాలం బళ్లారి రోడ్డు నుండి జూనియర్ కళాశాల వమైదానం వరకు శ్రీ సీతారాముల వారి విగ్రహాల ఊరేగింపు కార్యనరక్రమం అంగరంగ వైభవంగా సాగింది. ఈ ఊరేగింపులో ఏపిఐఐసి ఛైర్మెన్, నియోజకవర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి పాల్గొని స్వామివారిక ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాలేజీ మైదానంలో రాముల వారి ఉపన్యాసాలు, పాటలు, అయోధ్య రామాలయం కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం, తీర్థ ప్రసాదలు అందించారు. అలాగే ప్రపంచవ్యాప్తంగా ఎదురుచూస్తున్న ఆయోధ్య రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్టను పురష్కరించుకొని పట్టణంలోని వినాయకసర్కిల్‌లో వినాయక అసోషియేషన్ ఆధ్వర్యంలో శ్రీరాముని విగ్రహాన్ని పల్లకీ నందు ఊరేగింపుగా కోటలోని నగరేశ్వరస్వామి దేవాలయం నుండి వినాయకసర్కిల్ వరకు పెద్ద ఊరేగింపును చేపట్టారు. 500 సంవత్సరాల రామభక్తుల కళ ఈ రోజుతో సహకారం కావడంతో భక్తుల ఆనందాలకు హద్దు లేకుండా పోతోందని భక్తులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలలో మున్సిపల్ ఛైర్మెన్ పొరాళ్ల శిల్ప, రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి గౌని ఉపేంద్రారెడ్డి, వినాయక అసోషియేషన్ సభ్యులు శ్రీనివాసులు, కళ్యాణ్‌చక్రవర్తి, కొండాపురం శ్రీనివాసులు, నర్రా మధుసూదన్, కెరె వినాయక, హంపారెడ్డి, కెరె నాగరాజు, జగన్, ఎద్దుల పవన్, బండి కపిల్, హర్ష, పోలికి రాజేష్, బాబుప్రసాద్, గొల్ల రఘు, గురుమాల్ రాజు, బేకరి పృద్వీ తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో శ్రీసీతారామ లక్ష్మణ విగ్రహాలను ఊరేగిస్తున్న భక్తులు...

నిరుపేద పెళ్ళికి విరాళం....

రాయదుర్గం, జనవరి 22 ప్రభాతవార్త:

వివాహానికి విరాళం అందిస్తున్న బండి క్రిష్ణప్ప...

కుల, మతాలకు అతీతంగా అశించి వచ్చిన వారికి కాదనకుండా నిస్వార్థంతో సహాయం చేసి చేయూతనిస్తున్న వ్యక్తిగా వాల్మీకి సంక్షేమ సేవాసంఘం అధ్యక్షులు అన్ని సామాజిక వర్గాల వారి వున్నతలు పొందుకుంటున్నారు. ఈ క్రమంలో మహర్షి వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపన అనంతరం వాల్మీకి సంక్షేమ సేవాసమితి సభ్యులతో కలిసి ఆసేవా సమితి తరుపున పట్టణంలోని గుగ్గరట్టి ప్రాంతానికి నిరుపేద ముస్లిం సోదరి ఫజిల్ వివాహంకు ఆమె తల్లి హసీనాబీకు రూ.5,100విరాళం అందించారు. అనారోగ్య పరిస్థితుల కారణాలవల్ల ఆమె తండ్రి ఫక్రుద్దీన్ మరణించడంతో కష్టాల్లో ఉన్న ఆ నిరుపేద కుటుంబ సభ్యులు వాల్మీకి సంఘం అధ్యక్షులను కలిసి పరిస్థితి వివరించడంతో విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా వారికి ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సోదరులు తదితరులు పాల్గొన్నారు.

నిరంకుశత్వం పాలనకు చరమగీతం....

డి.హీరేహాళ్, జనవరి 22 ప్రభాతవార్త:

మాట్లాడుతున్న సిపిఎం నాయకులు లోకేష్

రాష్ట్రంలో ప్రజా పాలన లేదని సిఎం జగన్‌మోహన్‌రెడ్డి నియంతల ప్రవర్తిస్తున్నారని నిరంకుశత్వ పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గర పడ్డాయని సిపిఎం నాయ కుడు లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం డి.హీరేహాళ్ మండల కేంద్రంలోని అంగన్వాడీల సమ్మె శిబిరం వద్ద ప్రభుత్వ పాలన వైఫల్యాలపై విమర్శలు చేశారు. గత 42రోజులుగా అంగన్వాడీ కార్మికులు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న నిరవదిక సమ్మెలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం వారి డిమాండ్లను పట్టించుకోకపోగా వారి తొలగింపు పేరుతో భయాం దోళనకు గురిచేస్తున్నారని ఆవేదన చెందారు. చలో విజయవాడ జగనన్నకు చెబుదామనే కార్యక్రమం ద్వారా కోటి సంతకాలు సేకరణ చేయడం జరిగిందని, అందులో భాగంగా ఎక్కడిక్కడే అంగన్వాడీలను అరెస్ట్ చేయడం, టెంట్లు పీకేయడం, నోటీసులు ఇవ్వడం విధులకు చేరకపోతే ఉద్యోగాల నుండి తొలగిస్తామని బెదిరించడం ప్రభుత్వంది ఏయమైన చర్యఅని ఈ దుర్మార్గమైన నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పాదయాత్ర సందర్భంగా మీరు ఇచ్చన హామీలను అమలు చేయాలని అంగన్వాడీలు పలు విధాలుగా విన్నవించుకున్న పట్టించుకోని ఈ ప్రభుత్వం మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన హెచ్చరించారు. వారికి ఇచ్చిన హామీలను అమలు చేయండి, పాలన చేతకాక అన్ని రంగాలందు సమస్యలను పరిష్కరించడంలో విఫలమైన రాష్ట్ర ప్రభుత్వం పోటీసుల సహకారంతో రాత్రిపూట ఎక్కడక్కడ శిబిరాలు తొలగించడం, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, సిపిఐ, సిఐటియు నాయకుల ఆక్రమ అరెస్టు చేయడం ఈ ప్రభుత్వం చేతకాని దనానికి నిదర్శనమన్నారు.

శ్రీరామిరెడ్డి తాగునీరులేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు సర్పంచ్ మల్లేల వనిత

బ్రహ్మసముద్రం జనవరి 22 ప్రభాతవార్త,

సర్పంచ్ మల్లేల వనిత

శ్రీరామిరెడ్డి తాగునీరులేక ప్రజలు గత 22రోజులుగా ఇబ్బందులు ఎదుర్కోంటున్నా రని యస్ కొండాపురం సర్పంచ్ మల్లేల వనిత అన్నారు.తాగునీరు 22 రోజులుగా రాకపోవడంలో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే అధికారులు నిమ్మకునీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని అన్నారు.కొండాపురంలో శ్రీరామిరెడ్డి తాగునీరులేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పంఛాయితీ తాగునీరు కరెంట్‌వున్నప్పుడే వస్తుండటంతో ప్రజలు శ్రీరామిరెడ్డి తాగునీరుపై అదారపడుతున్నారని ఇప్పటికైనా అధికారులు శ్రీరామిరెడ్డి తాగునీరు వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఒకపత్రికా ప్రకటనలో తెలిపారు.

బోధ వ్యాధి నార్మూలణపై అవగాహన

కంబదూరు,జనవరి 22,ప్రభాతవార్త:

అవగాహన కల్పిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలో సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఎఎన్ఎంలు,స్థానిక చెక్‌పోస్టు కాలనీలో బోధక వ్వాధి నిర్మూలనపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు రక్త కమూణాలు చేకరించారు.అనంతరం మాట్లాడుతూ చుట్టుపక్కల ప్రదేశాలలో దోమలు ప్రభలకుండ పరిశుబ్రంగా ఉంచుకోవాలని వారు సూచించారు.

సమస్యను సిఎం దృష్టికి తీసుకెళతా

హిందూపురం, జనవరి 22 ప్రభాతవార్త

సమస్యలు తెలుసుకుంటున్న దీపిక

ప్రభుత్వం నుండి రావాల్సిన ప్రోత్సాహక ఇన్సెంటివ్ బకాయిలు చెల్లించాలని పట్టు రైతులు, రీలర్లు గత ఆరు రోజులుగా తమ డిమాండ్ల సాధనకై దీక్ష చేపడుతున్నారు. ఈ క్రమంలో సోమవారం హిందూపురం వైసిపి నియోజకవర్గం సమన్వయకర్త దీపిక దీక్షా శిబిరాన్ని సందర్శించి మంగళవారం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఉరవకొండకు వస్తున్న సందర్భంగా పట్టు రైతులు, రీలర్ల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతానని దీపిక హామి ఇచ్చారు. సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని ఆందోళన విరమించాలని పట్టు రైతులు, రీలర్లకు దీపిక సూచించారు.

అంతా రామమయం..!

- అయోధ్యలో శ్రీబాలరాముడి ప్రతిష్ఠవేళ హోరెత్తిన వేడుకలు

హిందూపురం టౌన్, జనవరి 22 ప్రభాతవార్త

పూజల్లో పాల్గొన్న దీపిక

అయోధ్యలో భవ్య మందిర నిర్మాణం, శ్రీబాలరాముని విగ్రహప్రతిష్ఠను పురస్కరించుకుని సోమవారం హిందూపురం పట్టణం, రూరల్ ప్రాంతాల్లో రామనామస్మరణ మారుమ్రోగింది. ఈ సందర్భంగా హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని కొట్నూరులో వెలసిన శ్రీఆంజనేయ స్వామి ఆలయంలో హిందూపురం వైసిపి నియోజకవర్గం సమన్వయకర్త దీపిక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. దీపిక మాట్లాడుతూ అయోధ్యలో బాల రాముడి విగ్రహప్రతిష్ఠ వేల సంఖ్యలో పాల్గొనడం సంతోషంగా వుందన్నారు. నియోజకవర్గంలోని ప్రజలకు శ్రీరాముని ఆశీస్సులు ఎల్లవేళలా వుండాలని ఆకాంక్షించారు. పట్టణంలోని లేపాక్షి రోడ్డులో వెలసిన శ్రీఅష్టలక్ష్మి ఆలయంలో శ్రీరామచంద్రమూర్తి ఉపాలయంలో విశేష అలంకరణలు, పూజలు నిర్వహించారు. అదేవిధంగా పట్టణంలోని శ్రీగాయత్రీ అమ్మవారి ఆలయంలో బ్రాహ్మణ సంఘం మహిళా మండలి ఐక్యత ఆధ్వర్యంలో సీతారాముల విగ్రహాలను పల్లకిలో ఊరేగించారు. అదేవిధంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని ఎస్‌డిజిఎస్ కళాశాల ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో బైసాని రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. సాదుశెట్టి సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని గరిడి గణపతి వద్ద భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని 13వవార్డు ఎస్ సడ్లపల్లిలో భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. హిందూపురం మాజీ మున్సిపల్‌చైర్మన్ బిఎస్ విద్యాసాగర్, బిఎస్ విశ్వనాథ్‌లు స్థానిక బిఎస్‌టి పెట్రోల్ బంకు వద్ద భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. శ్రీఅభయగణపతి సేవాసమితి ఆధ్వర్యంలో శ్రీరాములు వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. హిందూపురం పట్టణంలోని 11వవార్డు మోడల్‌కాలనీలో వెలసిన శ్రీవ్యాసరాయ ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో ఆలయ అధ్యక్షులు మినిస్ట్రీ ఆఫ్ అగ్రికల్చర్ సెంట్రల్ సీడ్ డైరెక్టర్ రమేష్‌రెడ్డి, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం జిల్లా అధ్యక్షులు రవితేజరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు శంకర శ్రీరాములు, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు. వానరసేన ఆధ్వర్యంలో కరసేవకులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా హిందూపురం పట్టణంలోని చిన్మయ విద్యాలయంలో విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ వేషదారణలతో ప్రత్యేకంగా ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ భీమరాజు, ట్రెజరర్ రఘునందన్‌గుప్తా, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణంలోని లక్ష్మిపురంలో వెలసిన బాలాజీ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు విజయగోపాల్, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణంలోని మేలాపురంలో వెలసిన రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి భక్తులు వేల సంఖ్యలో వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వెంకటేష్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా హిందూపురం పట్టణం, రూరల్ ప్రాంతాల్లోని ఆలయాలు భక్తుల శ్రీరామనామస్మరణతో పోటెత్తాయి.

అన్నప్రసాదాలు పంపిణీ చేస్తున్న విద్యాసాగర్, విశ్వనాథ్

వైసిపిలో టిడిపి, బిజెపి నుండి చేరిక

హిందూపురం, జనవరి 22 ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలోని 25వవార్డు, మెయిన్‌బజార్ ప్రాంతాల్లో టిడిపి, బిజెపిలకు చెందిన పలువురు వైసిపిలో చేరారు. స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక కార్యాలయంలలో సోమవారం సాయంత్రం పార్టీలో చేరేందుకు వచ్చిన వారికి వైసిపి కండువా వేసి ఆ పార్టీ నాయకులు వేణురెడ్డి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నక్కలపల్లి శ్రీరామ్‌రెడ్డి, మండల కన్వీనర్ రాము, తదితరులు పాల్గొన్నారు.

రామాలయంలో ప్రత్యేక పూజలు

రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన దృశ్యం

లేపాక్షిలో శ్రీసీతారాముల చిత్రపటం ఊరేగిస్తున్న దృశ్యం

లేపాక్షి, జనవరి 22 ప్రభాతవార్త

అయోధ్య రామాలయంలో శ్రీబాల రాముని విగ్రహప్రతిష్ఠను పురస్కరించుకుని మండల కేంద్రమైన లేపాక్షిలోని రామాలయంలో సోమవారం శ్రీసీతారామలక్ష్మణఆంజనేయస్వామికి అభిషేకాలు నిర్వహించి వివిధ రకాల పుష్పాలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం ప్రాంగణంలో జైశ్రీరామ్ నినాదాలతో మారుమ్రోగింది. లేపాక్షి భజన మందిరంలో యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీరామచంద్రుని చిత్రపటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భజన మందిరంలో శ్రీసీతారామాంజనేయ భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం లేపాక్షి పురవీధుల్లో శ్రీరాముని భజన కీర్తన ఆలపిస్తూ ముందుకు సాగారు. అదేవిధంగా కంచిసముద్రం ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పులమతి వీరాంజనేయస్వామి ఆలయంలో శ్రీసీతారామలక్ష్మణఆంజనేయస్వామికి అభిషేకాలు నిర్వహించి విశేషపూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు. ఈ సందర్భంగా జైశ్రీరామ్ అంటూ గ్రామంలో ఊరేగించారు.

ముప్పలకుంటలో శాంతలింగేశ్వరస్వామికి విశిష్ట పూజలు

బ్రహ్మసముద్రం జనవరి 22 ప్రభాతవార్త,

ప్రత్యేక పూజలు నిర్వహించిన దృశ్యం

మండలంలోని ముప్పలకుంట గ్రామంలో శ్రీ శాంతలింగేశ్వర స్వామికి విశిష్ట పూజలు నిర్వహించారు.శాతలింగేశ్వర స్వామి అనుస్థానంచేసి 26 సంవత్సరాలు పూర్తిచేసుకొన్న సందర్భంగా అనుస్థానోత్సవం సందర్భంగా కేధార్‌నాథ్ అలయ అస్థాన స్వామీజి శ్రీ నాల్వడీశాంత లింగేశ్వర స్వామి అధ్వర్యంలో నిర్వహించిన అనుస్థానోత్సవంలో ప్రజలు కళశాలతో ఊరేగింపుగా స్వామివారికి ఘనంగా స్వాగతం పలికారు, అనంతరం ప్రతేక పూజలతో పలు అభిశేఖాలు నిర్వహించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

శ్రీరామునికి ప్రత్యేక పూజలు

కళ్యాణదుర్గం టౌన్, జనవరి 22 ప్రభాతవార్త

పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

మునిసిపాలిటీ పరిధిలోని ప్రజలు, తేదేపా నాయకులు, ఆహ్వానం మేరకు, శ్రీ అయోధ్య రామ మందిరంలో కొలువు ధీరనున్న బలరామునని విగ్రహప్రాణప్రతిష్ట సందర్భంగా కోటవీధిలోని శ్రీశ్రీశ్రీ పట్టాభిరామస్వామి దేవాలయంలో పాల్గొని అయోధ్య శ్రీరాముని ఆశీస్సులు ఎల్లప్పుడూ నియోజకవర్గ ప్రజలపై ఉండాలని కోరుకుంటూ ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న కళ్యాణదుర్గం నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ మాదినేని ఉమా మహేశ్వరనాయుడు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ సమైక్యత శిభిరానికి కళ్యాణదుర్గం విద్యార్థి కె.గోవర్ధన్ ఎంపిక

కళ్యాణదుర్గం టౌన్, జనవరి 22 ప్రభాతవార్త

విద్యార్థిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్ ఇతరులు

జాతీయ సమైక్యత శిభిరానికి కళ్యాణదుర్గం ఎస్‌విజిఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన కె.గోవర్ధన్‌ఎంపికయ్యాడు. అలాగే కళాశాల ఎ న్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ కె.శ్రీధర్, డాక్టర్ కె.రవిశంకర్,విద్యార్థిని అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎంపికైన విద్యార్థికి ఎంపికైన ధృవ పత్రాన్ని అందించి అభినందించారు. బీకాంప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. జాతీయ సమైక్యత శిభిరంలో మన రాష్ట్ర సంస్కృతి సాంప్రదాయాలను ఇతర రాష్ట్రాల విద్యార్థుల ముందు ప్రదర్శించే అవకాశం నాకు లభించింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ కె.శ్రీధర్, డాక్టర్ కె.రవిశంకర్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వెంకట్ శేషయ్య, సూర్య నాగిరెడ్డి, అధ్యాపకులు, సుధాకర్, పరమేష్, గురుమోహన్, కవిత పాల్గొన్నారు.

కార్యకర్త కుటుంబాన్ని పరామిర్శించిన పల్లె

బుక్కపట్నంరూరల్, జనవరి 22, ప్రభాతవార్త

రామాంజినేయులు కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

మండల కేంద్రమైన బుక్కపట్నంలోని న్యూ ఇందిర కాలనీలో అనారోగ్యం కారణంగా మృతి చెందిన టిడిపి కార్యకర్త రామాంజినేయులు కుటుంబాన్ని మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి సోమవారం పరామర్శించారు. మృతుడి ఇంటి వద్దకు వెళ్ళి ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కొంత మేర ఆర్థిక సాయం అందించి అన్ని విధాల అందుబాటులో ఉంటామనిహామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చోళసముద్రంలో విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

లేపాక్షి, జనవరి 22 ప్రభాతవార్త

విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న దృశ్యం

మండలంలోని చోళసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రాధానోపాధ్యాయు రాలు సుధామణి ఆధ్వర్యంలో మండల కన్వీనర్ నారాయణస్వామి 8వ తరగతి చదువుతున్న 84 మంది విద్యార్థులకు దాదాపు 30 వేల రూపాయల విలువ చేసే ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించడం కోసం ట్యాబులు అందచేయడం జరుగుతుందన్నారు. ఆధునిక స

అంగన్‌వాడీలు అధైర్య పడకండి.. తేదేపా అండగా ఉంటుంది

- ఆత్మహత్యకు పాల్పడ్డ అంగన్‌వాడీ హెల్పర్‌కు పరామర్శ

- మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి

అనంతపురం అర్బన్, జనవరి 22 ప్రభాతవార్త

అంగణ్వఆడీలు అధైర్య పడకుండా ఉండాలని తేదేపా అండగా ఉంటుందని మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి పేర్కొన్నారు. నగరంలోని రాణి నగర్‌కు చెందిన అంగన్‌వాడీ హెల్పర్ సరిత ప్రభుత్వ ధమనకాండకు అనచివేతకు భయపడి ఆత్మహత్యకు పాల్పడి పావని ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఆమెను మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి సోమవారం పరామర్శించి, అండగా ఉంటామని అధైర్య పడవద్దని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 40 రోజులుగా అంగన్ వాడీలు తమ హక్కుల కోసం పోరాడుతుంటే, ప్రభుత్వ అల్టిమేటం జారీ చేసి సోమవారం ఉద్యోగంలో జాయిన్ కాకుంటే ఉద్యోగం నుంచి తీసివేస్తామని బెదిరిస్తుంటే, భయంకరమైన పరిస్థితిని కల్పిస్తుంటే భర్త లేడు, ఇద్దరు పిల్లల్ని ఎలా పోషించాలి ఉద్యోగం పోతే ఎట్లా అని అధైర్యపడి, ఆత్మహత్యకు పాల్పడిందన్నారు. ఆమె పరిస్థితి ఇంకా విషమంగానే ఉందని అవసరమైతే మెరుగైన చికిత్స కోసం బెంగుళూరుకి తరలించాలని డాక్టర్లకు సూచించినట్లు తెలిపారు. ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోందని, కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి అంగన్‌వాడీల న్యాయపరమైన సమస్యలు పరిష్కరించకుండా వాళ్లని వేధిస్తోందన్నారు. ఇటీవలే ఉరవకొండలో శాంతి యుతంగా నిరసన చేస్తున్న వారి ని ఈడ్చి కళ్లి పడేసిందని, ముఖ్య మంత్రి నియంతగా వ్యవహరి స్తూ హక్కుల కోసం ఎవరైనా పోరాడితే వారిని ఉక్కు పాదంతో అణచివేస్తున్నారని అంగన్వాడీలు అధైర్య పడవద్దని తెలుగుదేశం పార్టీ ఉంటుందని, రెండు నెలల్లో ప్రభు త్వం అధికారలోకి వస్తుందని ఉద్యోగంలో నుంచి తొలగించినా, తమ ప్రభుత్వం రాగానే తిరిగి నియమిస్తామని ఇటీవలే నారా చంద్ర బాబు నాయుడు ఆళ్లగడ్డ సభలో కూడా ప్రకటించారని, ధైర్యంగా ఉండా లన్నారు. ఆత్మ హత్యకు పాల్పడ్డ సరిత కుటుంబాన్ని ఆదుకుంటామని, ఆమె ఆసుపత్రి ఖర్చు లు కూడా భరిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకు రాలు పెండ్యాల శ్రీలత, తెలుగు మహిళలు స్వప్న, విజయ్, శ్రీరెడ్డి, డిష్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న అంగన్‌వాడీలను పరామర్శిస్తున్న ప్రభాకర్‌చౌదరి

తేదేపా విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి

- నారా లోకేష్ జన్మదినం సందర్భంగా భారీ బైక్ ర్యాలీ

- మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి

అనంతపురం అర్బన్, జనవరి 22 ప్రభాతవార్త

తేదేపా విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలని క్లస్టర్ యూనిట్ ఇన్‌చార్జ్‌లకు మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి సూచించారు. సోమవారం అనంతపురం అర్బన్ పార్టీ కార్యాలయంలో క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జ్‌ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి మాట్లాడుతూ.. బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ, బూట్‌లాగిన్ అంశాలపై క్లస్టర్ యూనిట్ ఇన్‌చార్జ్‌లకు పలు సూచనలు చేశారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో రాష్ట్రంలో మొదటి ఐదు స్థానాల్లో నిలిపే విధంగా ముందుకెళ్లాలని, వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. నారా లోకేష్ జన్మదిన సందర్భంగా మంగళవారం భారీ ఎత్తున బైక్ ర్యాలీ చేపడుతున్నామని, ఉదయం 10 గంటలకు అర్బన్ పార్టీ కార్యాలయం నుంచి బైక్ ర్యాలీ ప్రారంభమై, ఆర్ట్స్ కళాశాల ఎన్టీఆర్ విగ్రహం వరకు సాగు తుందన్నారు. తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. గత ప్రభుత్వంలో మనం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని, అనంత పురం అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమైందన్నారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు డిష్ నాగరాజు, వన్నూరప్ప, మార్కెట్ మహేష్, ముక్తియార్, గోపాల్‌గౌడ్, మారుతికుమార్ గౌడ్, రాజా రావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ శాసన సభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి

భారతీయుల ఐదు శతాబ్దాల కల నేటీకి నెరవేరింది

అయోధ్యలో బాలరాముడు ప్రాణ ప్రతిష్టతో కోట్లాది మంది స్వప్నం సాకారమైంది.

కట్టకిందపల్లి గ్రామ సర్పంచ్ బోనగిరి శోభ వరప్రసాద్‌రెడ్డి

అనంతపురం రూరల్,జనవరి 22 ప్రభాతవార్త:

అయోధ్యలో బాలరాముడు విగ్రహా ప్రాణ ప్రతిష్టతో భారతీయుల ఐదు శతాబ్దాల కల నేటీకి నెరవేరిందని,అలాగే కోట్లాది మంది స్వప్నం సాకారమైందని గ్రామ సర్పంచ్ బోనగిరి శోభ వరప్రసాద్‌రెడ్డి,గ్రామ నాయకులు కె.వెంకటరామిరెడ్డి, కె.నరేష్‌రెడ్డి, బి.జనార్దన్‌రెడ్డి, జి.రవీంద్రరెడ్డి, కె.ఎర్రిస్వామిరెడ్డి, బి.కుళ్లాయిరెడ్డి, బి.రాజశేఖర్‌రెడ్డి, కె.లక్ష్మిరెడ్డి, నవీన్‌కుమార్‌రెడ్డి,రామకృష్ణారెడ్డి,ఐ.చెన్నారెడ్డి పేర్కొన్నారు. అయోధ్యలో బాలరాముడు విగ్రహా ప్రాణ ప్రతిష్ట చేస్తున్న సందర్భంగా సోమవారం కట్టకిందపల్లి గ్రామంలోని రామాలయంలో శ్రీరామునికి ఘనంగా పూజ కార్యక్రమాలు నిర్వహించి దేవాలయంలో భజనాలు నిర్వహించి,గ్రామంలోని ప్రజలందరికి అన్నదాన కార్యక్రమం కట్టకిందపల్లి గ్రామ సర్పంచ్ బోనగిరి శోభ వరప్రసాద్‌రెడ్డి,గ్రామ నాయకులు కె.వెంకట రామిరెడ్డి, కె.నరేష్‌రెడ్డి, బి.జనార్దన్‌రెడ్డి ,జి.రవీంద్రరెడ్డి,కె.ఎర్రిస్వామిరెడ్డి, బి.కుళ్లాయిరెడ్డి, బి.రాజశేఖర్‌రెడ్డి, కె.లక్ష్మిరెడ్డి, నవీన్ కుమార్‌రెడ్డి,రామకృష్ణారెడ్డి, ఐ.చెన్నారెడ్డి, భక్తులు చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయోధ్యలో అభిజీత్ ముహూర్తంలో శ్రీరా ముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించడంతో అయోధ్యలో బాలరాముడు కొలు వుదీరాడం జరిగిందన్నారు. శ్రీరా ముడి విగ్రహా ప్రాణ ప్రతిష్ట కేవలం హిందువులకే కాదు మన నాగరికతకే చారిత్రా త్మకమైన ఘట్టమన్నారు.ఈ పవిత్రమైన కార్యక్రమంతో గౌరవం, ఐక్యత, మరియు సాంస్కృతిక గర్వంగా నిలుతుందన్నారు.అనంతరం శ్రీరా ముని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

కట్టకిందపల్లి రామాలయంలో భజనలు చేస్తున్న దృశ్యం

సీఎంగారు శ్రీనుకు విముక్తి కల్పించండి

- గాంధీ విగ్రహం ముందు మౌన దీక్షలో సాకే హరి

అనంతపురం న్యూటౌన్,
జనవరి 22 ప్రభాతవార్త

నేరం చేశాడో లేదో తెలియదు కానీ ఏళ్లుగా జైలు గోడల మధ్య నలిగి పోతున్న జనిపల్లి శ్రీనుకు న్యాయం చేయాలని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసి రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి పేర్కొన్నారు. సోమ వారం క్లాక్ టవర్ సమీపంలోని మహాత్మా గాంధీ విగ్రహం ముందు కోడి కత్తి కేసు ఆరోపణతో ఐదేళ్లుగా శిక్ష అనుభవిస్తున్న శ్రీనుకు సీఎం విముక్తి కల్పిం చాలని సాకే హరి మౌనం దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా సాకే హరి మాట్లాడుతూ. .ఒక్కసారి అవ కాశం ఇస్తే జన రంజక పాలన చేస్తానని పాద యాత్రతో ప్రజలకు చేరువై నమ్మిన వారిని మోసం చేస్తున్నారన్నారు. తనపై సామాన్య దళితుడు శ్రీను ఎలా దాడి చేశారని కట్టుదిట్టమైన భద్రత నిఘా నీడలో అది కోడికత్తితఓ హత్య ప్రయత్నం ఏ విధంగా జరిగిందో ప్రజలకు వివరించాలని కోరారు. ఏకదాటిగా బెయిల్ లేకుండా ఐదేళ్లు శ్రీనును కారాగా రంలో ఉంచడం అన్యాయమన్నారు. ఇప్పటికైనా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చొరవ చూపాలని శ్రీను కు బెయిల్ ఇవ్వాలి లేదా కేసు విచారణ వేగవంతంగా నడిపించాలన్నారు. లేదంటే ఎస్సీ, ఎస్టీలను ఏకం చేసి రాష్ట్ర ఉద్యమం చేస్తామన్నారు.

దీక్ష చేస్తున్న సాకే హరి

అయోధ్య రాముని ఆలయం ప్రతిష్ట సందర్భంగా ప్రసాదం..పానకం పంపిణీ

ప్రసాదం, పానకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

అనంతపురం అర్బన్, జనవరి 22 ప్రభాతవార్త

అయోధ్య రామ మందిరం నిర్మాణం పూర్తి అయి విగ్రహ ప్రతిష్ట సందర్భంగా 42వ డివిజన్ శ్రీ కోదండరామాలయం, అరవరోడ్డులో ఆరవ రోడ్డు మిత్ర బృందం ఉదయం ఏర్పాటు చేసిన పానకం, వడపప్పు ప్రసాదంగా భక్తులకు పంపడం జరిగింది. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ మహత్తరమైన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుడి ధర్మ కర్త వి.శ్రీనివాస్‌రెడ్డి, మాజీ కార్పోరేటర్ అండ్ నగర మహిళా అధ్యక్షురాలు విజయశ్రీరెడ్డి, దూదేకుల వలి, భార్గవ్ ప్రసాద్, సంజీవ్ కుమార్, కమ్మ గిరి రాము, గిరి, గోపాల్, శీన, రఘు, అనిల్, దూద్ పిరా, మోహన్, సందీప్, సతీష్‌రెడ్డి, గణేష్, మనోహర్, నిరంజన్, దాసరి రమేష్, హనుమంతు పాల్గొన్నారు.

25న బాషావలి షా దర్గా ఉరుసు వేడుకలు

అనంతపురం రూరల్,జనవరి 22 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం కొడిమి గ్రామ శివారు రాచానపల్లి దర్గా వెలసిన హజరత్ ఖ్వాజా సయ్యద్ షా మొహమ్మద్ ఖాసీం ఖాద్రీ అల్ మారుఫ్ హజరత్ సయ్యద్ భాషా వలి షా చిస్తీఉల్ ఖాద్రీ స్వామివారి ఉరుసు ఈ నెల 25న నిర్వహించడం జరుగుతుందని హసనత్ దర్గా కమిటీ, రాచానపల్లి,కొడిమి దర్గా వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ కొడిమి గ్రామ శివారు రాచానపల్లి దర్గా వెలసిన హజరత్ ఖ్వాజా సయ్యద్ షా మొహమ్మద్ ఖాసీం ఖాద్రీ అల్ మారుఫ్ హజరత్ సయ్యద్ భాషా వలి షా చిస్తీఉల్ ఖాద్రీ స్వామివారి దర్గా సకల జనావళికి సహృద యంతో స్వాగతం పలుకుతూ వెల్లి విరిసిందని,సర్వ మతాలకు ఆదర్శంగా మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తోందని ఈ దర్గా సుమారు 700 వందల సంవత్సరాల పైగా చరిత్ర కలిగిన దర్గా మరుగున పడి ఏలాంటీ అభివృద్ధికి నోచుకోని సమయంలో నంద్యాల జిల్లా బనగానపల్లెకు చెందిన హజరత్ సయ్యద్ అహ్మద్ బాదుషా ఖాద్రీస్వామి,ఆధ్వర్యంలో ఈ దర్గా ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు.ఈ దర్గాకు రాయలసీమ నుంచే కాకుండా కర్ణాటక, తమిళనాడు,మహారాష్ట్ర నుండి భక్తులు వచ్చి ఈ దర్గాను సందర్శిం చడం జరుగుతుందన్నారు.ప్రతి సంవత్సరం హిందూ,ముస్లిం సోదరులు దర్గా గంధం ఉరుసు ఉత్సవాలు సమైక్యంగా నిర్వహించుకోవడం జరుగుతు ందన్నారు.ఈ దర్గా సమాధిపై ఉన్న వేప చెట్టు ఆకు సర్వరోగ నివారిణీగా భక్తుల్లో విశ్వాసాన్నికొలకోల్పడం జరుగుతుందన్నారు.బాషావలి మహనీయుడు కరుణిస్తే అన్ని కష్టాలు తీరుతాయనే నమ్మకంతో ప్రజల్లో కలిగి కులమతాలకు అతీతంగా భక్తాదులు నేటీకి బాషావలి స్వామిని భక్తీ భావంతో కొలవడం జరుగుతుందన్నారు.ఇటీవల కాలంలో ఈ దర్గాను ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి,ఎంపి గోరంట్ల మాధవ్,జెడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మలు సందర్శించి దర్గా ప్రాంతాంలోని పలు సమస్యలను తెలుకొని ఇక్కడికి విచ్చేసే భక్తుల సౌకార్యార్థం వసతులు కల్పించడానికి మరియు దర్గా అభివృద్ధికి తమ వంతుగా కృషి చేస్తామని తెలియజేయడం జరిగిందన్నారు.

నిదన వాడ పెద్దమ్మగుడి నిర్మాణానికి విరాళం అందించిన దండు

శింగనమల, జనవరి 22 ప్రభాతవార్త

మండల పరిధిలోని నిదనవాడ గ్రామంలో పెద్దమ్మగుడి నిర్మాణానికి సోమవారం తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు రూ.50 వేలు విరాళం అందించారు. నిదన వాడ గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు పెద్దిరెడ్డి ఎస్‌వి.నారాయణరెడ్డి ప్రతాప్‌రెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, చెన్న కేశవులు, రవీంద్రరెడ్డి, నారాయణరెడ్డిల ఆధ్వర్యంలో ఆయన విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు టిడిపి నాయకులు దాసరి గంగాధర్, మాజీ ఎంపిటిసి కుళ్లాయప్ప, బిసి సెల్ బెస్త నారాయణస్వామి, కాయల సురేష్ యాదవ్, ప్రసాద్‌నాయక్, వడ్డే పవన్ తదితరులు పాల్గొన్నారు.

కొరివిపల్లిలో సిపిఐ నూతన గ్రామ కమిటీ

శింగనమల,
జనవరి 22 ప్రభాతవార్త

మండల పరిధిలోని కొరివిపల్లి గ్రామంలో సోమవారం సిపిఐ జిల్లా సమితి సభ్యులు తరిమెల రామాంజినేయులు ఆధ్వర్యంలో సిపిఐ నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత కమ్యునిస్టు పార్టీ నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కొరకు పోరాటాల్లో అగ్రభాగంలో ఉంటుందని, రైతు కార్మిక, కర్షక హక్కుల సాధన కోసం నిత్యం ఉద్యమాలు కొనసాగిస్తామన్నారు. పార్టీకి కార్యకర్తలు ముఖ్యమని అందులో భాగంగా శాఖలు చురుగ్గా పనిచేయాలని ఆయన తెలిపారు. గ్రామంలో 30 మందిని కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శిగా రామ్మోహన్, సహాయ కార్యదర్శిగా రవిశంకర్, కమిటీ సభ్యులుగా లక్ష్మి రంగయ్య, నారాయణస్వామి, రవి, రామాంజినేయులు, చంద్ర, బాలకృష్ణ, చిన్న వీరనారాయణ, రామాంజినేయులు, నరేంద్ర, శ్రీనాథ్, రామ్మోహన్, వెంకటనారాయణ, స్వాతి, కాంతమ్మ, లక్ష్మిదేవి, శ్రీరాములు, పెద్దన్న, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

నూతన గ్రామ కమిటీ సభ్యులు

అంగన్‌వాడీ ఉద్యోగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వ వైఖరి దుర్మార్గం

టిడిపి జిల్లా అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి

శింగనమల, జనవరి 22 ప్రభాతవార్త

రాష్ట్రంలో అంగన్‌వాడీ ఉద్యోగుల పట్ల ప్రభుత్వ వైఖరి దుర్మార్గంగా ఉందని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి విమర్శించారు. అం గన్‌వాడీ ఉద్యోగులు సమ్మెను విరమించి విధుల్లో చేరకుంటే వారిని తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడం దుర్మార్గమైన చర్య అని ఆ చర్యను ఖండిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికైనా అంగన్‌వాడీ ఉద్యోగులు సమస్యలను పరిష్కరించి వారికి న్యాయం చేయాలన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అంగన్‌వాడీ ఉద్యోగులకు న్యాయబద్ధమైన సమస్యలన్నీ పరిష్కరిస్తామని ఆయన పేర్కొన్నారు.

డేగల కృష్ణమూర్తి

నిబంధనలకు జడిసి..నిరసనలు విడిచి..!

ః విధుల్లో చేరుతున్నట్లు ప్రకటించిన కార్యకర్తలు - 548 మందికి గానూ చేరనివారు ఆరుగురే..!

తాడిపత్రి,జనవరి22, ప్రభాతవార్తః తమ డిమాండ్ల కోసం 41 రోజుల పాటు నిరసన కార్యక్రమాలు చేపట్టిన అంగన్‌వాడీ కార్యకర్తలు ఎట్టకేలకు ప్రభుత్వం విధించిన కఠిన నిబంధనలకు దిగిరావాల్సి వచ్చింది. ప్రభుత్వం విధించిన గడువులోపు విధుల్లో చేరకపోతే విధుల నుంచి తొలగిస్తామనే ప్రభుత్వ నిర్ణయానికి జడిసిన అంగన్ వాడీ కార్యకర్తలు తాడిపత్రి సీడీపీవో కార్యాలయానికి పెద్ద ఎత్తున తరలివచ్చారు. తాడిపత్రి క్లస్టర్ పరిధిలో ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న 254 మంది మెయిన్ అంగన్‌వాడీ కార్య కర్తలు, 254 మంది సహాయకులు, 40 మంది మిని అంగన్ వాడీ కార్య కర్తలకు గానూ 542 మంది విధుల్లో చేరుతున్నట్లు సీడీపీవో వద్ద సోమవారం రిపోర్టు చేసుకోవడం గమనార్హం.

ః డిమాండ్ల పరిష్కారం ప్రశ్నార్థకమేనా..?

డిసెంబరు 8వ తేదీ నుంచి జనవరి 21 వరకు అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు చేపట్టిన నిరనసన దీక్షలు నిష్ప్రయోజనమేనా అనే భావన అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకుల్లో నెలకొంది. కనీస వేతనం రూ. 26 వేలు చేయాలని, గ్రాడ్యుటీని అమలు చేయాలని, మినీ సెంటర్లను మెయిన్‌గా మార్చాలని, మినీ కార్యకర్తలకు పదోన్నతులు కల్పించాలని, సర్వీసులో ఉంటూ చనిపోయిన కార్యకర్తల కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశం కల్పించాలనే తదితర 9 డిమాండ్లతో వారు చేపట్టిన నిరసన దీక్షలు 41 రోజులు దాటినా ప్రభుత్వం దిగిరాకపోవడంతో విధిలేక విధుల్లో చేరాల్సి వచ్చింది. వేలాది మంది చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారనే కారణంతో ప్రభుత్వం ఎస్మా ప్రయోగించడానికి పూనుకోవడంతో అంగన్ వాడీ కార్యకర్తలు విధుల్లో చేరక తప్పలేదు. దీంతో ప్రభుత్వం అంగీకరించిన కొన్ని డిమాండ్‌లైనా నెరవేరతాయో లేదో తేలని పరిస్థితి నెలకొంది. అంగన్‌వాడీ సిబ్బంది డిమాండ్లలో మెజారిటీ వాటికి అంగీకారం తెలిపినా దిగిరాలేదని, వారు కోరిన అన్ని డిమాండ్లను అంగీకరిస్తే మున్సిపల్ సిబ్బంది, ఎమ్‌డీఎమ్ ఏజెన్సీలు, సర్వశిక్ష అభియాన్ సిబ్బంది డిమాండ్లకు కూడా తలొగ్గాల్సి వస్తుందని భావించిన ప్రభుత్వం కఠినంగా వ్యవహరించి నట్లు వాదనలు వినిపిస్తున్నాయి. పలు గ్రామాల్లోని ప్రజల్లో అంగన్‌వాడీ సిబ్బంది విధుల నిర్వహణపై అసంతృప్తి ఎక్కువగా ఉందని, వీరికి వేతనాలు పెంచితే ఆ కుటుంబం మాత్రమే సంతృప్తి వ్యక్తం చేస్తుందని, గ్రామస్తుల్లో మాత్రం మరింత అసంతృప్తి పెరుగుతుందనే తమ ప్రభుత్వం ఇలా కఠినంగా వ్యవహరిస్తోందని అధికార పార్టీ నాయకులు అభిప్రాయపడుతుండటం విశేషం.

ః తాడిపత్రి క్లస్టర్ పరిధిలో మొతం 302 అంగన్‌వాడీ కేంద్రాలుండగా ప్రస్తుతం 254 మెయిన్ అంగన్‌వాడీ కేంద్రాలు, 40 మినీ అంగన్‌వాడీ కేంద్రాల్లో 548 మంది విధులు నిర్వహిస్తున్నారు. మిగిలిన 8 కేంద్రాల్లో సిబ్బంది లేక ఇన్‌ఛార్జిలతో నెట్టుకొస్తున్నారు. ప్రభుత్వం సోమవారం నాటికి గడువు విధించగా తేరెన్నపల్లి కార్యకర్త, ఇగడూరు, చుక్కలూరు-3, కదరగుట్టపల్లి, ఆసుపత్రి పాళెం, నందలపాడు-2 కేంద్రాలకు చెందిన సహాయకులు మాత్రమే విధుల్లో చేరలేదని సీడీపీవో తెలిపారు. మంగళవారం నుంచి అన్ని అంగన్‌వాడీ కేంద్రాలు యథావిధిగా నడుస్తాయని ఆమె వివరించారు.

సీడీపీఓ కార్యాలయం వద్దకు తరలివచ్చిన కార్యకర్తలు

అంగీకార పత్రాలు అందజేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

జగన్ పాలనలో అర్భాటమే తప్ప అభివృద్ధి శూన్యం

- జగన్‌కు గుణపాఠం నేర్పుదాం.. చంద్రబాబును ముఖ్యమంత్రిని చేద్దాం

- రామగిరి బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్

పామిడి, జనవరి 22 ప్రభాతవార్త

జగన్మోహన్‌రెడ్డి పాలనలో ఆర్భాటమే తప్ప అభివృద్ధి శూన్యంగా మారిం దని గుంతకల్లు మాజీ ఎమ్మెలే్య, తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ జితేం ద్రగౌడ్ ధ్వజమెత్తారు. రాబోవు ఎన్నికల్లో టిడిపి గెలుపే లక్ష్యంగా అడుగులు వేస్తూ లక్ష్యానికి అనుగుణంగా కార్యక్రమాలను నిర్వహి స్తున్న గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్ సోమవారం సాయంత్రం నియోజ కవర్గ యువనేత ధర్మతేజ్‌గౌడ్, అనీల్‌గౌడ్‌తో కలిసి మండల పరిదిలోని రామగిరి గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొని జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య విధానాలను ప్రజలకు వివరిస్తూ టిడిపిని గెలిపించి చంద్రబాబునాయుడును మరోసారి ముఖ్యమంత్రిగా చేయాలని ప్రజలను అభ్యర్థించారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెలే్య జితేంద్రగౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని 5 కోట్ల మంది ప్రజల భవిష్యత్తుకు చంద్రబాబునాయుడు గ్యారెంటీ అన్నారు. మహిళలకు మహాశక్తి భరోసా కల్పిస్తోందని తెలిపారు. మహాశక్తి ద్వార 18 ఏళ్ళు నిండిన వారికి ఆడ బిడ్డ నిధి కింద రూ.1500, తల్లికి వందనం కింద ఇంటిలో విద్యన భ్యశి స్తున్న వారిలో ఒక్కొక్కరికీ రూ.15 వేలు, ధీపం పథకం కింద ప్రతి కుంటుంబానికి ఏడాదికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా పంపి ణీ చేయటం జరుగుతుందన్నారు. ఉచిత బస్సు ప్రయాణం పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు టికెట్లు లేని ప్రయాణ సౌకర్యం, అన్నదాత పథకం కింద ప్రతి రైతుకు ఏడాదికి రూ.20 వేలు అందజేస్తారని తెలి యజేస్తూ యువగళం పేరుతో నిరుద్యోగ యువతకు 20 లక్షల ఉద్యోగా లు కల్పిస్తూ ప్రతి నిరుద్యోగికి నెలకు రూ.3 వేలు నిరుద్యోగ భృతిని అందిస్తారని బిసిలకు రక్షణ చట్టాన్ని తీసుకొచ్చి వారికి అన్నివిధాల అండగా నిలుస్తూ పేదలను సంపన్నులను చేస్తూ ఐదేళ్ళలో పేదల ఆధాయాన్ని రెట్టింపు, ఇంటింటికి మంచినీటి పథకం ద్వార ప్రతిఇంటికి ఉచితంగా ట్యాప్ కనెక్షన్ అంద జేయాలని నిర్ణయిస్తూ చంద్రబాబునాయుడు అన్నివర్గాల భవిష్యత్తుకు గ్యారెంటీని ఇస్తున్నారన్నారు. నియోజకవర్గ యువనేత ధర్మతే జ్‌గౌడ్ మాట్లా డుతూ చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావటం ద్వారనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సాధ్యం అందువల్ల రాష్ట్రంలో నీచ రాజకీయాలకు పాల్పడుతూ అరాచక పాలనను కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి జగన్మో హన్‌రెడ్డికి తగిణ గుణపాఠం నేర్పుతూనే చంద్రబాబునాయుడును మరోసారి ముఖ్యమంత్రిని చేద్దామని ప్రజలకు పిలుపునిచ్చారు. అంతకుముందు గ్రామానికి చెందిన టిడిపి శ్రేణులు జితేంద్రగౌడ్, ధర్మతేజ్ గౌడ్‌కు ఘన స్వాగతం పలుకుతూ సన్మానించారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు పాళ్యం నారాయణ స్వామి, ఆనంద్‌బాబు, రాజేష్‌నాయక్, సుధర్శన్‌బాబు, పల్లె శ్రీనివా సులు, గౌసిఫీర, సుంకిరెడ్డి, బొజ్జిరెడ్డి, గంగాధర్, వెంకటేష్, రమేష్, రవినాథ్‌గౌడ్, నరేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు చంద్రబాబునాయుడు ప్రకటించిన పథకాలను వివరిస్తున్న మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్.

యువనేతలు ధర్మతేజ్‌గౌడ్, అనీల్ గౌడ్‌ను సన్మానిస్తున్న టిడిపి శ్రేణులు

నమ్మినందుకు అంగన్‌వాడీలను నయవంచన చేసిన ప్రభుత్వం - జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్

అనంతపురం ఓల్డ్‌టౌన్, జనవరి 22 ప్రభాతవార్త

ఎన్నికల ముందు నా అక్కచెల్లె మ్మలంటూ అంగన్‌వాడీ లకు తెలంగాణ కంటే వెయ్యి రూపాయలు అధికంగా జీతం ఇస్తానని నమ్మబలికిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేడు అదే అంగన్‌వాడి అక్కచెల్లె మ్మలను నయ వంచనకు గురి చేశారని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్య క్తం చేశారు. అంగన్ వాడి సహాయకురాలు సరిత ఆత్మహత్యాయ త్నానికి ప్రభుత్వ నిరంకుశ వైఖరే కారణ మన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్య మంత్రి స్థాయిలో వున్న వ్యక్తి చిన్న పాటి జీతాలతో పనిచేస్తున్న వారిపట్ల సానుకూల దృక్ప థంతో ఆలోచన చేయాలి కానీ ఒక నియంతలా హక్కుల సాధన కోసం పోరా డుతున్న వారిపై కఠినంగా వ్యవహరించడం దుర్మార్గపు చర్య న్నారు. ఇక మరోవైపు అంగన్ వాడి మహిళలపై పాలక పక్షానికి చెందిన సోషల్ మీడియా వారు పైశాచికంగా చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రతి ఒక్కరు తీవ్రంగా ఖండించాలన్నారు. అంగన్‌వాడి అక్కచెల్లెమ్మలకు జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అండగా నిలుస్తారుని ఈ సందర్భంగా టిసి వరుణ్ భరోసా ఇచ్చారు.

మాట్లాడ

04ATP22_04ATP22.qxd 22-01-2024 PM 11:48 Page 1

వైఎస్ఆర్‌సిపిలో బడుగు బలహీన వర్గాలకు పెద్ద పీట

- సామాజిక సమీకరణలో భాగంగా సమన్వయ కర్త ఎంపిక - జగనన్నే నా ధైర్యం.. కార్యకర్తలే నా గుండె ధైర్యం - రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల, జనవరి 22 ప్రభాతవార్త

వైఎస్ఆర్‌సిపిలో ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీలకు రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పెద్ద పీట వేశారని, రాష్ట్రప్రభుత్వ విద్యా సలహా దారు ఆలూరు సాంబశివారెడ్డి అన్నారు. సోమవారం నియోజకవర్గ నూతన సమన్వయ కర్త వీరాంజినేయులు పరిచయ కార్యక్రమాన్ని పార్టీ శ్రేణుల మధ్య జిల్లా కేంద్రంలోని కెటిఆర్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పార్టీ అధ్యక్షులు పైలా నరసింహయ్య, అనంతపురం పార్లమెంట్ సమన్వ యకర్త పెనుకొండ ఎమ్మెల్యే శంకర్‌నారాయణలు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆలూరు సాంబశివారెడ్డి మాట్లాడుతూ.. సామాజిక సమీకరణ లో భాగంగా ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల కు అనుగుణంగా ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి సహ కారంతో ఎం.వీరాం జినేయులును నియోజకవర్గ సమన్వ యకర్తగా నియామకం జరిగిందన్నారు. జగన్ పెట్టిన అభ్యర్థి కోసం తాను, తన భార్య ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మా వతి ఇద్దరం ప్రచారం చేస్తామన్నారు. పార్టీ శ్రేణులం దరిపైనా జగనన్న పెట్టు కున్న నమ్మకాన్ని కలిసి కట్టుగా నిలబెట్టుకుందామని పిలుపునిచ్చారు. వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని ఒంటరిగా ఎదుర్కోలేక టిడిపి, జనసేన అనేక ఇతర పార్టీలు గుంపుగా వస్తున్నాయన్నారు. వాటన్నింటినీ తిప్పికొట్టి మరోసారి జగనన్నను మరోసారి ముఖ్య మంత్రిని చేసుకోవాలన్నారు. శింగనమల సెం టిమెంట్‌ను మరోసారి రుజువు చేసి వీరాంజినేయులను ఎమ్మెల్యేగా గెలిపిం చుకుని జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని పేర్కొన్నారు.

సమావేశంలో ప్రసంగిస్తున్న ఆలూరు సాంబశివారెడి

నియోజకవర్గ సమన్వయ కర్తను పరిచయం చేస్తున్న ఆలూరు సాంబశివారెడ్డి

సమిష్టి కృషితో జగన్‌ను ముఖ్యమంత్రిని చేసుకుందాం : నియోజకవర్గ వర్గ ఇన్‌చార్జ్ ఎం.వీరాంజినేయులు

తనలాంటి సామాన్యుడిని ఇలాంటి వేది క మీదకు ఎక్కె అవకాశం కల్పిం చిన దళిత, బహుజన, అణగా రిన వర్గాల దైవం డాక్టర్ బిఆర్. అంబేద్కర్‌కు రుణపడి ఉంటామని వీరా ంజినేయులు అన్నారు. దేశ చరిత్రలోనే అంబేద్కర్ ఆశయాలను ముం దుకు తీసుకెళ్లిన నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసి, నా మైనార్టీ అంటూ అణగా రిన వర్గాలను హక్కున చేర్చుకుంటున్న అభినవ అంబేద్కర్ ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఒక పేద కుటుంబం నుంచి వచ్చిన తనమీద నమ్మకంతో ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్యేజొన్నలగడ్డ పద్మావతికి, ఆలూరు సాంబ శివారెడ్డికి ఆయన ధన్య వాదాలు తెలిపారు. నియోజక వర్గంలోని కార్యకర్తలను, నాయకులను సమన్వయం చేసకుంటూ అందు బాటులో ఉంటూ పార్టీ బలో పేతానికి కృషి చేస్తానన్నారు. ఒక సామాజిక విప్లవం తీసుకురావడానికి జగన్ మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారని, అనం తపురం పార్లమెంట్ సమన్వయకర్త, పెనుకొండ ఎమ్మెల్యే శంకర్ నారాయణ అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి, ఎమ్మెల్యే ఎంతో కృషి చేశారని వైఎస్ఆర్ సిపి జిల్లా అధ్యక్షులు పైలా నర సింహయ్య ప్రసంసించారు. సామాజిక సమీకరణలో భాగంగా జగన్ మోహన్‌రెడ్డి తీసుకున్న నిర్ణయానికి ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి కట్టుబడటం అభినం దనీయమన్నారు. ఈ కార్యక్ర మంలో నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, చైర్మన్‌లు, మండల నాయ కులు, కన్వీనర్లు, వైకాపా నాయకులు, కార్య కర్తలు, అభిమానులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఎన్నికలు వస్తున్నాయని జాతీయ పార్టీలతో చంద్రబాబు కుట్రలు

- గతంలో ఎన్నడూ లేని రీతిలో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశాం - రాజీవ్ కాలనీ, నారాయణపురంపంచాయితీలలో రూ.60 కోట్లతో అభివృద్ధి చేశాం - అర్బన్ ఎమ్మెల్యే అనంత - మరోమారు సీఎంగా జగన్‌ను ఎమ్మెల్యేగా అనంతను చేసుకుందాం జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

అనంతపురం సిటీ, జనవరి 22 ప్రభాతవార్త

రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రజా మద్దతు లేని చంద్రబాబునాయుడు రోజుకొక కుట్ర చేస్తున్నారని అందులో భాగంగానే జాతీయ పార్టీ నేతలతో కలిసి రాష్ట్రంలో వైసీపీ ప్రభు త్వం చేస్తున్న అభివృద్ధిని డైవర్ట్ చేసే ప్రయత్నాలు చేస్తున్నారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరా మిరెడ్డి పేర్కొ న్నారు. నియోజకవర్గ పరిధిలోని నారాయణపురం, రాజీవ్‌కాలనీ పంచాయితీలలో వైసీపీ పాలనలో జరిగిన రూ.60 కోట్ల అభివృద్ధి పనులకు సంబంధించిన శిలా ఫలకాలను ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మతో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాల్లో శిలా ఫలకాలను ఆవిష్కరించిన అనంతరం రాజీవ్ కాలనీ, సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గతంలో రాజీవ్ కాలనీని గత పాలకులు దత్తత పేరిట కాలం గడిపారు తప్పా ఏ ఒక్క అభివృద్ధి, సంక్షేమాన్ని చేపట్ట లేక పోయారన్నారు. గత ఎన్నికల సమయంలో తాము నారాయణపురం, రాజీవ్ కాలనీ పర్యటించినప్పుడు ఇక్కడి ప్రజలు తమకు రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని తమ దృష్టికి తీసుకొచ్చారని, అధికారంలోకి రాగానే వాటిని పరిష్క రిస్తామని ఇచ్చిన మాట మేరకు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అన్ని కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చామన్నారు. అందులోభాగంగానే నారా యణపురంపంచాయితీలో రూ.43 కోట్లు రాజీవ్ కాలనీలో రూ.17కోట్లు వెచ్చించి అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. నారాయణ పురం వంక బ్రిడ్జి పనులను త్వరలోనే ప్రారంభిస్తామని పేర్కొన్నారు. రాజీవ్ కాలనీ ఏర్పడినప్పటి నుంచి జరగని అభివృద్ధి నాలు గున్నర ఏళ్ల వైసీపీ పాలనలో చేసి చూపించామ న్నా రు. జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ.. అనంతపురం నియో జకవర్గ పరిధిలో గతంలో ఏ ప్రజా ప్రతినిధి చేయని రీతిలో రూ.800 కోట్లతో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అభివృద్ధి పనులు చేసి చూపించారన్నారు. మీ కళ్ల ముందు చేసిన అభివృద్ధిని చూసి రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డిని చేసి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చేసుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచు ఆశాబి, ఎంపిపి వరలక్ష్మి, జడ్పిటిసి జూటూరు చంద్ర, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు ఉమ్మడి మధన్ మోహన్‌రెడ్డి, రూరల్ క్లస్టర్ కన్వీనర్ హుస్సేన్, ఎంపిటిసిలు నాగేంద్ర, సంధ్య, స్రుతి, వైసీపీ నేతలు ఉమ్మడి జగన్‌మోహన్‌రెడ్డి, మల్లెల వేణుగోపాల్, అంజి, మధన్‌మోహన్, సత్యన్న, మనోజ్‌రెడ్డి, రహీం, దౌలా, పసులూరు ఓబులేసు, పంచాయతీ కార్యదర్శులు అశోక్‌బాబు, ముత్యాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అనంత

హెల్త్ సెంటర్ ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే, జడ్పి చైర్మన్

మరోమారు సిఎం జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించండి

- ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

అమడగూరు, జనవరి 22 ప్రభాతవార్త

వచ్చే ఎన్నికల్లో మరోమారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో పాటు పుట్టపర్తి నియోజకవర్గంలో తనను ప్రజలు ఆశీర్వదించాలని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ప్రజలను కోరారు. మండలంలో నాల్గవ రోజు ఎమ్మెల్యే పాదయాత్ర చినగానపల్లి పంచాయతీ నుండి గాజులపల్లి, చెర్లోపల్లి, కసం ద్రం, మమదాబాద్, జెకెపల్లి పంచాయతీ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారు. రాష్ట్ర అభివృద్ధి సిఎం జగన్‌తోనే సాధ్యమన్నారు. అదేవిధంగా స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ఆర్ రైతు విజయసంకల్పయాత్రలో భాగంగా హంద్రీనీవా సుజల స్రవంతి ఎత్తిపోతల పథకం ద్వారా 864 కోట్లతో నియోజకవర్గంలోని 193 చెరువులకు నీరు నింపడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. రానున్న ఎన్నికల్లో మరోమారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి పట్టం కట్టాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి అపర్ణరెడ్డి, వైసిపి రాష్ట్ర మహిళా కార్యదర్శి దేశాయి భారతి, ఎంపిపి గజ్జల ప్రసాద్‌రెడ్డి, జెడ్‌పిటిసి కవితా శంకర్‌రెడ్డి, కన్వీనర్ సూరిరెడ్డి, హౌసింగ్ స్టేట్ కార్పోరేషన్ డైరెక్టర్ శేషురెడ్డి, బట్రాజుల కార్పోరేషన్ డైరెక్టర్ మధుసూదన్‌రాజు, వడ్డెర రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ ఉమారాజు, మార్కెట్‌యార్డు వైస్‌చైర్మన్ నక్కల చెన్నప్ప, సర్పంచులు సద్దపల్లి శ్రీధర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, రంగారెడ్డి, సరస్వ తి శంకర్, ఆదినారాయణ, ఎంపిటి సిలు, పెద్దప్పయ్య, శ్రీరాములు, నాగరా జు, లక్ష్మీపతి, ఆదినారా యణరెడ్డి, సహకారబ్యాంకు అధ్యక్షులు బొమ్మిరెడ్డి సూర్యనారాయణరెడ్డి, బొట్టుసా ్వమి, సచివాలయం కన్వీనర్లు దాదిరెడ్డి, హరినాథ్‌రెడ్డి, లచ్చి, కొక్కం టిపల్లి కిష్టప్ప, గోపాల్‌రెడ్డి, రవీంద్రారెడ్డి, దొడ్డెప్ప, జయప్ప, వైద్య ఆరోగ్య సిబ్బ ంది, సచివాలయం సిబ్బంది, ఆర్‌డ బ్ల్యుఎస్ సిబ్బంది, డీలర్ల సంఘం నాయకులు, తదితర వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఎస్ఐ బలరాం బందోబస్తు ఏర్పాటు చేశారు.

పాదయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి అపర్ణరెడ్డి

ధర్మవరంలో బిసిలకు స్వాతంత్ర్యం ఎక్కడా

- ఎమ్మెల్యే కార్పోరేట్ దోపిడీకి అడ్డుకట్ట వేస్తాం - బిసిలకు సముచిత స్థానం కల్పిస్తాం - ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్

ముదిగుబ్బ, జనవరి 22 ప్రభాతవార్త

రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాలుగా బిసిలు అధికారపార్టీలో నలిగి పోతున్నారని ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. సోమవారం ముదిగుబ్బలో జయహో బిసి కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్ పాల్గొన్నారు. ఈ కార్ యక్రమానికి వచ్చిన పరిటాల శ్రీరామ్‌కు అభిమానులు, పార్టీ కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ప్రతే ్యకంగా బెంగుళూరు నుండి తెప్పించిన గజమాలను క్రేన్ సాయంతో స్వాగతం పలికారు. పరిటాల శ్రీరామ్ రాక సందర్భంగా ముదిగుబ్బ జాతీయ రహ దారి ఇసుక వేస్తే రాలనంత జనం శ్రీరామ్‌కు స్వాగతం పలికారు. స్థానిక కసూ ్తరిబా పాఠశాల నుండి పెట్రోల్ పంపు వరకు సాగిన ర్యాలీలో దాదా పు వేల సంఖ్యలో బైకులతో అభిమానులు పాల్గొన్నారు. అనంతరం స్థానిక షాదిమహల్‌లో ఏర్పాటు చేసిన జయహో బిసి సదస్సులో పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ప్రస్తుత వైకాపా పాలనలో ఆ పార్టీ నాయకులు భూకబ్జాలు, దౌర్జన్యాలు, దాడులు చేస్తూ అరాచకపాలన కొనసాగిస్తున్నారని దీనికి చరమ గీతం పాడి తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా వున్న బిసిలు తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టేలా బిసిలు ఏకతాటిపైకి రావాలన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ధర్మవరం నియోజకవర్గంలో ఒక వింత పరిస్థితి వుందని ఇక్కడ ఆస్తులు సంపాదించుకున్నా, డబ్బులు సంపాదిం చుకున్నా చెప్పుకోవ డానికి భయపడాల్సిన పరిస్థితి వుందన్నారు. ఇక్కడ బిసిలు రాజకీయంగా రాణిం చాలంటే వైసిపి నేతలకు భయపడాల్సి వుందన్నారు. బిసిలు ఇన్ని రోజులు ఎమ్మెల్యేకు భయపడి మౌనంగా వున్నారని పరిటాల కుటుంబం బిసిలకు వెన్నుదన్నుగా వుంటుందని ఎవరూ భయడాల్సిన అవసరం లేదని ఇప్పుడైనా ధైర్యంగా ముందుకు రావాలన్నారు. ఐదేళ్ల పాల నలో వైకాపా నాయకులు టిడిపి నేతలపై దౌర్జన్యానికి దిగి అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేశారని రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి పట్టం కడితే వైసిపి వారి లెక్కలు తేల్చే రోజులు దగ్గరలోనే వున్నా యన్నారు. ఎన్నికలు ఎన్ని రోజుల్లో లేవని భయపెట్టే పాలన సాగించేరోజులు పోయాయన్నారు. అనంతరం కంది కుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లాలో బిసిలు అత్యధిక సంఖ్యలో వున్నారని వారు తలుచు కుంటూ రాబోయే ఎన్నికల్లో అన్ని స్థానాలు టిడిపి వైశం చేసుకు ంటుందని ఆయన పేర్కొన్నారు. ధర్మవరం నియోజ కవర్గంలో అధికారపార్టీ దోపిడి ఎంత భయానకంగా వుందనేది ధర్మవరం ప్రజలకు తెలుసన్నారు. ముదిగుబ్బలో కోట్లాది రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములను వైకాపా నాయకులు దౌర్జన్యంగా ఆక్రమించుకుని కోట్లాది రూపాయలు దండుకున్న విషయం ముదిగుబ్బ మండలంలో ఏ గ్రామానికి వెళ్లి అడిగినా వైసిపి అరాచకాలు ఇట్టే తెలుస్తా యన్నారు. మాజీ ఎంఎల్‌సి తిప్పేస్వామి మాట్లాడుతూ పరిటాల కుటుంబం అంటే రాష్ట్రంలో అన్ని ప్రాంతాల వారికి అభిమానం వుందని ఆయన పేర్కొన్నారు. పరిటాల శ్రీరామ్‌కు ముదిగుబ్బ మండలంలో ఇంత భారీ ఎత్తున స్వాగతం లభించడం ఆ కుటుంబంపై వున్న అభిమానమే నన్నారు. బడుగు, బలహీనవర్గాలకు న్యాయం జరగాలంటే శ్రీరామ్‌ను గెలిపించు కోవాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. ఈ కార్ యక్రమాన్ని ఇంత విజయ వంతం చేసినందుకు మండల కన్వీనర్ ప్రభాకర్‌నాయుడు, క్లస్టర్ కన్వీనర్ మనోహర్, సీనియర్ నాయకులు తుమ్మల నాయుడుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

పరిటాల శ్రీరామ్‌కు గజమాలతో స్వాగతం పలుకుతున్న దృశ్యం

జయహో బిసి సభలో మాట్లాడుతున్న పరిటాల శ్రీరామ్

పరిటాల రవీంద్ర వర్ధంతి ఏర్పాట్లను పరిశీలన

రామగిరి, జనవరి 22 ప్రభాతవార్త

మాజీ మంత్రి, దివంగత పరిటాల రవీంద్ర 19వ వర్ధంతి ఈ నెల 24న జరగనుంది. ఆ వర్ధంతి ఏర్పాట్లను మాజీ మంత్రి పరిటాల సునీత ఆమె కుటుంబ సభ్యులు, స్థానిక నేతలతో కలిసి సోమవారం పరి శీలించారు. పరిటాల రవీం ద్ర వర్ధంతికి అభిమానులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు ప్రతి యేటా కూడా వేల సంఖ్యలో తరలివస్తుంటారు. ఈ ఏడాది కూడా అభిమానులు అధిక సంఖ్యలో తరలి వస్తారన్న సమాచారం అందడంతో ముందస్తుగా భారీ ఏర్పాట్లను చేపట్టారు. ఇప్పటికే నీటి కొళాయిలు మరమ్మత్తులు చేయించడం, వంట సామాగ్రిని సిద్ధం చేయడం, భోజనశాల ఏర్పాట్లను పరిశీలించారు. ఆమె వెంట టిడిపి సీనియర్ నాయకుడు ఎల్.నారా యణచౌదరి, ధర్మవరపు బాలాజీ, రామ్మూర్తినాయుడు తదితరులు ఉన్నారు.

పరిటాల రవీంద్ర వర్ధంతి ఏర్పాట్లను పరి శీలిస్తునన మాజీ మంత్రి పరిటాల సునీత

ధాన్యరాసులకు పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్

-స్వగ్రామం కౌకుంట్లలో తన పొలంలో పండిన పంటల పరిశీలన

ఉరవకొండ, జనవరి 22 ప్రభాతవార్త

మండల పరిధిలోని తన స్వగ్రామమైన కౌకుంట్లలో ఉరవకొండ ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ ధాన్యరాసులకు పూజలు నిర్వహించారు. గ్రామంలోగల తమ పొలాల్లో పండిన పప్పుశెనగ తదితర పంటలను కోసి నూర్పిడి చేయగా అక్కడికి చేరుకొని ధాన్యరాసులకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఈ ఏడాదైనా సంవృద్ధిగా వర్షాలు కురిసి పాడి పంటలతో రైతులు సంతోషంగా ఉండి రాష్ట్రం సుభిక్షం కావాలని దేవున్ని ప్రార్థిస్తున్నానన్నారు.

కౌకుంట్లలో సోమవారం ధాన్యరాసులకు పూజలు చేస్తున్న ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ దృశ్యాలు

తుది ఓటర్ల జాబితా విడుదల

- జిల్లాలో ఓటర్లు 19,94,544 మంది - పుపరుష ఓటర్లు 9,88,176 మంది, మహిళా ఓటర్లు 10,06,123 మంది, థర్డ్ జెండర్ ఓ టర్లు 245 - జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి వెల్లడి

అనంతపురం, జనవరి 22 ప్రభాతవార్త బ్యూరో

ఎస్ఎస్ఆర్-2024లో భాగంగా జిల్లాలో 19,94,544 మంది ఓ టర్లు ఉన్నారని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి పేర్కొన్నారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో ఎన్నికలపై జిల్లా కలెక్టర్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎస్ఎస్ఆర్ -2024లో భాగంగా తుది ఓ టర్ల జాబితా విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ విషయమై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతిని ధులతో సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. తుది ఓటర్ల జాబితాను వారికి అందజేశామన్నారు. జిల్లాలోని ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో కూడా తుది ఓటర్ల జాబితా ప్రచురించామన్నారు. జిల్లాలో జనవరి 22వతేదీ నాటికి ఎస్ఎస్ఆర్-2024లో భాగంగా పురుష ఓటర్లు 9,88,176 మంది, మహిళ్ళా ఓ టర్లు 10,06,123 మంది, థర్డ్ జెండర్ ఓటర్లు 245 మంది ఉన్నారన్నారు. డిసెంబర్ 9వ తేది తర్వాత ఇప్పటికే ఫామ్ 6, 7, 8 కలుపుకుని 15వేలు ఈఆర్ఓ నెట్‌లో పెండింగ్ ఉన్నాయని, వచ్చిన వాటిని వచ్చినట్టుగా పరిశీలన చేసి కంటిన్యూషన్ అప్డేషన్ ప్రక్రియలో పరిష్కరిం చడం జరుగుతుందన్నారు. పిడబ్ల్యూడి, 80 ఏళ్లు నిండిన వారికి హోం ఓటింగ్ హక్కు కల్పించడం జరిగిందన్నారు. జిల్లాలో స్పెషల్ డ్రైవ్ పెట్టి పిడబ్ల్యూడి ఓ టర్లు 27,817 మందికి మార్కింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లాలో ఫామ్-6కి సంబంధించి, 1,35,684 క్లెయిమ్స్ ఓటర్ హెల్ప్‌లైన్ ద్వారా ఆన్‌లైన్‌లో ఇంటింటికీ వెళ్లినప్పుడు వచ్చిన దరఖాస్తులు, మొదటిసారి ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి దరఖాస్తులు తీసుకోవడం జరిగిందని, ఎన్నికల కమిషనర్ గైడెన్స్ ప్రకారం పరిశీలన చేసి పరిష్క రించడం జరిగిందని, ఇందులో 1,18,633 క్లెయిన్స్ యాక్సెప్ట్ చేయ డం జరిగిందని, ర కరకాల కారణాల వద్వారా మళ్లీ దరఖా స్తు చేసుకున్న 18 సంవత్సరాలు నిండకుండానే దరఖాస్తు చేసుకున్న 17,0 47 క్లెయిమ్స్ రిజెక్ట్ చేశామన్నారు. ఫామ్-7కి సంబంధించి 1,17,826 దరఖాస్తులు తీసుకోవడం జరిగిందని, 86,777 క్లెయిమ్స్ యాక్సెప్ట్ చేయడం జరిగిం దని, 30,975 క్లెయిమ్స్ రిజెక్ట్ చేశామన్నారు. మేజర్ క్లెయిమ్స్ ఆబ్జెక్టర్, ఆబ్జెక్టివ్ ఒకే పేరు మీద 13 వేల వరకు వచ్చిన క్లెయిమ్స్ రిజెక్ట్ చేశారని తెలిపారు. కాన్‌ట్యూయెన్స్ మాడిఫికేషన్ కింద తెలియక ఫామ్-8 చేసుకో వాల్సి ఉండగా ఫామ్-7 దరఖాస్తు చేసుకున్న 4 వేల క్లెయిమ్స్ రిజెక్ట్ చేశా మని, ఎన్నికల కమిషన్ ఆదేశాల మ ఏరకు బల్క్ క్లెయిమ్స్‌లను మనము యాక్సెప్ట్ చేయడం లేదన్నారు. కొన్ని సందర్భాల్లో బల్క్ అప్లికేషన్లు రావడం జరిగిందని, వాటిని విచారణ చేయగా ఫాల్స్ అని తేలాక తర్వాత ఎఫ్ఐఆర్ నమోదు చేస్తామని, ఇప్పటి వరకు 4 ఎఫ్ఐఆర్‌లు బుక్ చేయడం జరిగిం దని, ఈ రోజు మరో రెండు ఎఫ్ఐఆర్‌లు కూడా నమో దు చేయడం జరుగు తుంద న్నారు. బల్క్ క్లెములు ఫైల్ చేయడానికి వీలు లేదన్నారు. అర్హత కలిగి ఓటరుకి ఓటు హక్కు కల్పించాలన్నారు. డెత్ కేసు లకు సంబంధించి డెత్ సర్టిఫికెట్ తీసుకుని తొలగించడం జరుగుతోం ద న్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనలు ఫాలో అయిన తర్వాత శాశ్వ తంగా మైగ్రేటెడ్ వారి ని తొలగించడం జరుగు తుంద న్నారు. ఫామ్- 8కి సంబంధించి 1,27,750 దర ఖాస్తులు తీసుకోవడం జరిగిందని, 1,20, 858 క్లెయిమ్స్ యాక్సెప్ట్ చేయడం జరిగిందని, 6,888 క్లెయిమ్స్ రిజెక్ట్ చేశామన్నారు. ఫామ్-8 కి సంబంధించి ఎలాంటి సమస్య లు లేవన్నారు. ఎలక్షన్ కమిషన్ నుంచి హెల్పి ఎలక్టోరల్ రోల్ తయారు చేయాల ని ఆదేశాలు వచ్చాయన్నారు. అర్హత ఉన్నప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని, అర్హత లేక, చనిపోయిన, డూప్లికేట్ ఓ టర్లను తొలగిం చామన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ఫజర్యాదులకు సంబంధించి కోనేరు సురేష్, రాప్తాడు నియోజక ్వర్గంకి సంబంధించి పరిటాల సునీత, ఉరవకొండ నియోజకవర్గానికి సంబం ధించి విశ్వేశ్వరరెడ్డి, రఘురామరాజు కలిపి దాదాపు 70,286 ఫిర్యాదులు రావడం జరిగిందన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం ఇంటింటికీ వెళ్లి పరిశ్రలన చేసిన అనంతరం పరిష్కరించడం జరిగిందన్నారు. ఫజర్యా దులకు సంబంధించి ఎలాంటి చర్యలు తీసుకున్నామనేది రిపోర్టులు సబ్మిట్ చేయడం జరిగిందని, రాజకీయ పార్టీల ప్రతినిధులకు కూడా తెలియజేశా మని, ఎన్నికల కమిషన్ కార్యాల యానికి కూడా నివేదిక అందించామాని, ఎలాంటి ఫిర్యాదులు పెండింగ్ లేవన్నారు. బల్క్ దరఖాస్తులకు సంబంధించి అచ్చెన్నాయుడు నుంచి మేజర్‌గా ఒక ఫిర్యాదు వచ్చిందని, దానికి సంబంధించి విచారణ చేయడం జరిగిందని, నిజాయితీగా ఉన్న వాటిపై చర్యలు తీసుకోవడం జరిగిందని, ఫాల్స్ బల్క్ ఫిర్యాదులపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగిందన్నారు. కంటిన్యూ అప్‌డేషన్ కింద ఫామ్-6, 7, 8లకు సంబంధించి ఇంకా 15,905దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నా యని, వాటిని విచారణ చేయడం జరుగుతుందని, సకాలంలో వాటిని కూడా పరిష్కరిస్తామన్నారు. తుది ఓటర్ల జాబితా ప్రచురణ అనంతరం ఈఆర్ఓ నెట్ అన్ ప్రిజ్ అవుతుందని, వచ్చిన దరఖాస్తులను విచారణ చేసి పరిష్కరిస్తామని తెలిపారు. 18-19 ఓటర్లకు సంబంధించి స్వీప్ యాక్టివిటీల ను చేపట్టామని, 2024 జనవరి 1వ తేది నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పిస్తామ న్నారు. 36,837 మంది కొత్తగా 18-19 సంవత్సరాలు పూర్తయిన వారిని గుర్తించి ఎన్‌రోల్ చేయించి ఓటు హక్కు కల్పిస్తామన్నారు.

జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఓటర్ల తుది జాబితా ఇదే..

మొదటిపేజి తరువాయి... పురుషులు, 122471 మహిళలు, 18 మంది థర్డ్ జెండర్ వెరసి, 246,463 మంది పెనుకొండ నియోజకవర్గంలోని పురుషులు 1,17,310 ఉండగా మహిళలు 11,6369, థర్డ్ జెండర్ 3 వెరసి మొత్తం 23,3682, పుట్టపర్తి నియోజకవర్గంలోని పురుషులు 10,4092 ఉండగా మహిళలు 105970, థర్డ్ జెండర్లు 14 వెరసి మొత్తం 210076. ధర్మవరం నియోజకవర్గంలోని పురుషులు 119086, మహిళలు 120451 ఉండగా థర్డ్ జెండర్లు 20 వెరసి మొత్తం 2,39557, కదిరి నియోజకవర్గంలోని పురుషులు 1,23,742, మహిళలు 12702, థర్డ్ జెండర్లు 7 వెరసి మొత్తం 250776 మందిఓటర్లు ఉన్నారు.

ఉదాత్త ఆశయం మాది.... ఉత్తుత్తి ప్రేమ జగన్‌రెడ్డిది

మాజీ మంత్రి కాలవ

డి.హీర